


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక




సంపుటి: 04 సంచిక: 205 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 03 మంగళవారం సెప్టెంబరు 2024 పేజీలు: 13 వెల: రూ. 6/-



# కాంగ్రెస్‌లో... ప్రకంపనలు?

"సినీ నటుడు నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూల్చివేతతో బడాబాబుల్లో ఒక్కసారిగా హైడ్రా దడ మొదలైంది? ఈ విషయం రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ సంచలనంగా మారింది. ఆ తర్వాత నాగార్జున ఎన్ కన్వేన్షన్ ఇష్యూ లో స్టే ఇవ్వడంతో ఆ అంశం ఇప్పుడు కోర్టు పరిధిలో ఉంది.ఇక తాజాగా హైడ్రాపై మరో సీనియర్ కాంగ్రెస్ నేత కన్నెర్ర చేశారు. కేంద్ర మాజీ మంత్రి పల్లం రాజు సోదరులకు సంబంధించిన ప్రాపర్టీని కూడా హైడ్రా నేలమట్టం చేసింది. దీన్ని సీరియస్‌గా తీసుకున్న పల్లంరాజు .. తెలంగాణ సర్కారు తీరుపై గుర్రుగా ఉన్నారు."

## అక్రమ కట్టడాలపై వందల నోటీసులు జారీ
## హైడ్రాపై కాంగ్రెస్ సీనియర్లు ఆగ్రహం
## ఇష్టం వచ్చినట్లు కూల్చితే ఎలా...
## కాంగ్రెస్ హైకమాండ్‌కు ఫిర్యాదులు
## తలనొప్పిగా మారిన హైడ్రా చర్యలు

**హైదరాబాద్:** కాంగ్రెస్ సర్కార్‌పై సొంత పార్టీ నేతలే గుర్రుగా ఉన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న హైడ్రాపై కాంగ్రెస్ నేతలు కారాలు, మిరియాలు నూరుతున్నారు. ఇన్నాళ్లు విపక్షమే హైడ్రాను టార్గెట్ చేస్తే.. ఇప్పుడు హస్తం పార్టీ చేతులు పడుతున్నాయి. ఇష్టం వచ్చినట్లు కూల్చేస్తే ఎలా అంటూ ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ సీనియర్లు ఏకంగా అధిష్టానానికి ఫిర్యాదులు పంపుతున్నారట? కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు తాజాగా చేసిన ట్వీట్‌లతో ప్రభుత్వంపై

మిగతా 2లో

# ప్రాజెక్టుల్లో జలకళ

## నిండుకుండల్లా మారిన జలాశయాలు
## భారీ వర్షాలతో సంతరించుకున్న జలకళ
## ప్రాజెక్టుల వద్ద పర్యాటకుల సందడి



వాయుగుండం ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురవడంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. గోదావరి, కృష్ణా పరివాహకంలోని ప్రాజెక్టులు అన్నీ నిండుకుండను తలపిస్తున్నాయి. ఎస్ఆర్ఎస్పీ పూర్తిగా నిండటంతో ఉత్తర తెలంగాణ రైతుల్లో సంతోషం వ్యక్తం అవుతోంది.

2

# ఖమ్మం జిల్లాకు 10 మెడికల్ క్యాంపులు

## రాష్ట్రవ్యాప్తంగా వరద ప్రభావిత ప్రాంతాల్లోనూ ఏర్పాటు
## వైద్య, ఆరోగ్యశాఖ అధికారులకు మంత్రి దామోదర ఆదేశం



ఖమ్మం జిల్లాకు 10 మెడికల్ క్యాంపులు రాష్ట్రంలోని వరద ప్రభావిత ప్రాంతాలు, పునరావాస కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆరోగ్యశాఖ అధికారులను మంత్రి దామోదర రాజనర్సింహా ఆదేశించారు.

2

## మృతుల కుటుంబాలకు
# రూ.25 లక్షల పరిహారమివ్వాలి

- 9 సీట్లిచ్చిన ఖమ్మంలో 9 మందినైనా కాపాడలేకపోయారు
- ముగ్గురు మంత్రులున్నా పట్టించుకోలేదు
- ప్రభుత్వ వైఫల్యంతోనే 31 మంది చనిపోయిండ్రు
- విపత్తులోనూ రేవంత్ రాజకీయం
- మాజీ మంత్రి హరీశ్‌రావు

2



# రూ.5,430 కోట్ల ఆస్తి నష్టం

## నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10వేలు పరిహారం
## రాష్ట్రంలో 8 ప్రాంతాల్లో విపత్తు బృందాలు ఏర్పాటు చేస్తాం
## ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అండగా ఉంటుంది
## 40 సె.మీ వర్షపాతం ఎప్పుడు చూడలేదు
## సీఎం రేవంత్ రెడ్డి



**ఖమ్మం సెప్టెంబరు 02:** వరదల వల్ల రాష్ట్రంలో రూ.5,430 కోట్ల ఆస్తి నష్టం జరిగిందన్న ఆయన, విపత్కర పరిస్థితుల్లో కేంద్రం పెద్దన్న పాత్ర పోషించి రాష్ట్రానికి సాయం చేయాలని సీఎం రేవంత్ కోరారు. వరద ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ తమ ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఖమ్మంలో వరద ప్రాంతాల్లో పర్యటించిన అనంతరం మంత్రులతో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ మేరకు మాట్లాడిన సీఎం, నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరానికి రూ.10 వేలు పరిహారం ఇస్తామని ప్రకటించారు. నష్టం తీవ్రంగా ఉన్నందున జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్రాన్ని ఇప్పటికే కోరామని ముఖ్యమంత్రి తెలిపారు. వరదల వల్ల ఖమ్మం జిల్లా తీవ్రంగా నష్టపోయిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 40 సెంటీమీటర్ల వర్షాన్ని ఎప్పుడూ చూడలేదని ప్రజలు అంటున్నారని తెలిపారు. ఖమ్మం జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన సీఎం అధికారులతో సమీక్ష నిర్వహించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పంటనష్టం వివరాలు సేకరిస్తున్నామని, పరిహారం ప్రకటిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరానికి రూ.10 వేలు పరిహారం ఇస్తామని తెలిపారు. రాష్ట్రంలోని 8 ప్రాంతాల్లో విపత్తు బృందాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రధాని స్వయంగా వచ్చి నష్టాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ విపత్తుగా పరిగణించి వెంటనే నిధులు ఇవ్వాలని కోరినట్లు రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు వరదల వల్ల రాష్ట్రంలో 16 మంది మరణించినట్లు సీఎం వెల్లడించారు. వరద బాధితులు సర్వం కోల్పోయారని, వారికి ఆహారం, తాగునీరు, ఔషధాలు సకాలంలో అందిస్తున్నట్లు తెలిపారు. ఆ దిశగానే ఎక్కడికక్కడ పునరావాస శిబిరాలు ఏర్పాటు చేశామని వివరించారు. దెబ్బతిన్న రోడ్లు త్వరగా

మిగతా 2లో

## ప్రాణాలు పోయినా
# భూములివ్వం

- పచ్చని పొలాల్లో 'ఫార్మా' వొద్దు
- సంగారెడ్డి జిల్లాలో అధికారులను అడ్డుకున్న బాధితులు



ప్రాణాలు పోయినా ఫార్మాసిటీకి భూములివ్వం జీవనాధారమైన పచ్చని పంటపొలాలను తీసుకుని.. తీవ్రమైన నష్టం చేకూర్చే ఫార్మాసిటీ ఏర్పాటుకు తమ ప్రాణాలు పోయినా సరే భూములను ఇచ్చేది లేదని, సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ మండలంలోని వడ్డి, డప్పూర్, మల్గి గ్రామాల ప్రజలు తేల్చిచెప్పారు.

2

# ముంచుకొస్తున్న మరో తుపాన్

- మరో 5 రోజులు భారీ వర్షాలు
- హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక
- కామారెడ్డిలో 25.4సెం.మి వర్షం

2



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

### జలకళ

హైదరాబాద్: భారీ వర్షాలతో రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులు అన్నీ నిండిపోయాయి. నిజామాబాద్ జిల్లా శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద ఉధృతి కొనసాగుతోంది. ప్రాజెక్టు నుంచి 40 గేట్ల ద్వారా లక్షన్నర క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి దాదాపు రెండు లక్షల క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులో 1088.8 అడుగుల వరద నీరు ఉంది. భారీ వర్షాల కారణంగా గోదావరి తీరం వైపు, ప్రాజెక్టు వైపు ప్రజలు ఎవరు రావద్దని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. నిర్మల్ జిల్లా కడెం జలాశయానికి వరద ఉధృతి పెరిగింది. ఆదివారం అర్ధరాత్రి 12 గంటల తర్వాత లక్షకు పైగా క్యూసెక్కుల వరద నీరు వస్తుండటంతో ఆ మేర దిగువకు నీటిని విడుదల చేశారు.భైంసాలోని గడ్డెన్న వాగు ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. మూడు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కుబీర్?లో విటలేశ్వరుని ఆలయంలో భారీగా వర్షపు నీరు వచ్చి చేరుతోంది. కడెం, గడ్డెన్న వాగు నుంచి వరద రావడంతో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు జలకళను సంతరించుకుంది. ప్రాజెక్టు సామర్థ్యం 20 టీఎంసీలు కాగా 18 టీఎంసీలకు నీటిమట్టం చేరింది. నాగార్జున సాగర్ జలాశయానికి భారీగా వరద చేరుతుండటంతో 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి 5 లక్షల క్యూసెక్కులకుపైగా నీరు వస్తుండగా గేట్లను ఎత్తి స్పిల్ వే ద్వారా 5 లక్షల పైచిలుకు క్యూసెక్కుల వరద దిగువకు వదులుతున్నారు. నాగార్జున సాగర్ జలాశయం మొత్తం నీటిమట్టం 590 అడుగులు ఉండగా ప్రస్తుతం 587.10 అడుగులుగా ఉంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రాజెక్టులకు వరద కొనసాగుతుంది. ఆదివారం కురిసిన వర్షానికి శంకర సముద్రం, సరళ సాగర్ రామన్‌పాడు, కోయిల్ సాగర్ జలాశయాలకు ఎగువ ప్రాంతాల నుంచి భారీ ఎత్తున వరద నీరు పోటెత్తడంతో రెండో రోజు కూడా ప్రాజెక్టు నుంచి నీటి విడుదల కొనసాగింది. దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ జలాశయం నుంచి నాలుగు గేట్ల ద్వారా 12 వేల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు.ప్రాజెక్టులను సందర్శించేందుకు పర్యాటకులు ఆసక్తి చూపడంతో ఆయా ప్రాజెక్టుల వద్ద సందడి నెలకొంది. ఎగువ నుంచి భారీగా వరద ప్రవాహం రావడంతో పులిచింతల జలాశయానికి 5 లక్షల 40 వేలకుపైనే క్యూసెక్కుల వరద వస్తుండగా అంతే మొత్తం నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. తాజా వర్షాలతో వరద మరింతగా పెరిగింది. ఆల్మట్టి, నారాయణపూర్, ఉజ్జయిని జలశయాలు నిండడంతో జూరాలకు మూడు లక్షల క్యూసెక్కులకు పైగా వరద వస్తోంది. దాదాపుగా అంతే మొత్తాన్ని దిగువకు వదులుతున్నారు. తుంగభద్ర ప్రాజెక్టు కూడా పూర్తి సామర్థ్యానికి దగ్గర పడుతుండడంతో అక్కడి నుంచి ఔట్ ఫ్లో కొనసాగుతోంది.

### ఖమ్మం జిల్లాకు 10 మెడికల్ క్యాంపులు

హైదరాబాద్, సెప్టెంబర్ 2 రాష్ట్రంలోని వరద ప్రభావిత ప్రాంతాలు, పునరావాస కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆరోగ్యశాఖ అధికారులను మంత్రి దామోదర రాజనర్సిం హ ఆదేశించారు. అవసరమైన వారికి టెస్టులు చేసి, మెడిసిన్ అందజేయాలని సూచించారు. ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ కర్ణన్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ వాణి, వైద్యవిధాన పరిషత్తు కమిషనర్ అజయ్‌కుమార్, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవిందర్ నాయక్‌తో మంత్రి సోమవారం సాయంత్రం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వరదతీవ్రత ఎకువగా ఉన్న ఖమ్మం జిల్లాలో 10 మెడికల్ టీమ్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రతి టీమ్‌లో స్పెషలిస్ట్ డాక్టర్లు, సిబ్బంది, టెస్టులు చేయడానికి అవసరమైన పరికరాలు, మెడిసిన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

### ప్రాణాలు పోయినా భూములివ్వం

న్యాల్‌కల్, సెప్టెంబర్ 2: జీవనాధారమైన పచ్చని పంటపొలాలను తీసుకుని.. తీవ్రమైన నష్టం చేకూర్చే ఫార్మాసిటీ ఏర్పాటుకు తమ ప్రాణాలు పోయినా సరే భూములను ఇచ్చేది లేదని, ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ మండలంలోని వడ్డి, డప్పూర్, మల్గి గ్రామాల ప్రజలు తేల్చిచెప్పారు. ఆయా గ్రామాల పరిధిలో ఫార్మాసిటీ ఏర్పాటుకు సేకరించే భూములను పరిశీలించేందుకు సోమవారం వచ్చిన జిల్లా ట్రైనీ కలెక్టర్ మనోజ్, జిల్లా రెవెన్యూ డిప్యూటీ కలెక్టర్ మాధురి, జహీరాబాద్ ఆర్డీవో రాజును డప్పూర్-మల్గి గ్రామాల శివారులో స్థానికులు అడ్డుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు, భూబాధితులు మాట్లాడుతూ.. తమ గ్రామాల పరిధిలో 2 వేల ఎకరాల్లో ఫార్మాసిటీ ఏర్పాటు కోసం గుట్టుచప్పుడు కాకుండా అధికారులు సర్వే చేసి గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు.

### కాంగ్రెస్‌లో ప్రకంపనలు ?

యుద్ధం ప్రకటించినట్లైందంటున్నారు.తెలంగాణ సర్కారు తీసుకొచ్చిన హైడ్రా ఇప్పుడు టాక్ ఆఫ్ ద స్టేట్‌గా మారింది. ఎక్కడ చూసిన హైడ్రా పేరే మారు మ్రోగుతోంది. ముఖ్యంగా అవుటర్ రింగ్ రోడ్ లోపల గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు కాపాడటం కోసం రేవంత్ రెడ్డి సర్కారు హైడ్రా తీసుకొచ్చింది. దీనికి సీనియర్ ఐపీఎస్ ఏవీ రంగనాథ్‌ను కమిషనర్‌గా నియమించి ఫుల్ పవర్స్ ఇచ్చింది ప్రభుత్వం.రూల్స్‌కు భిన్నంగా ఉన్న కట్టడాలను నిర్ధాక్షిణ్యంగా కూల్చేయమని ఆదేశాలిచ్చింది సర్కారు. దీంతో రోజుకొక చోట హైడ్రా బుల్డోజర్లు అక్రమ కట్టడాలపై విరుచుకుపడుతున్నాయి. ఇక చెరువుల్లో ఫుల్ ట్యాంక్ లెవల్ ? ఎఫ్టీఎల్‌లో ఉన్న నిర్మాణాలు తొలగించుకోవాలని ఇప్పటికే వందల నోటీసులు జారీ చేయడం కలకలం రేపుతోంది.ఇంత వరకు అంతా బాగానే ఉన్నా? కొన్ని అంశాలు సర్కారుకు తలనొప్పిగా మారుతున్నాయి. బంజారాహిల్స్లో ఒక పార్కు స్థలం విషయంలో ఏకంగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై కేసు పెట్టింది హైడ్రా. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న దానం.. హైడ్రాపై చిర్రుబుర్రులాడారు. సిటీకి ఎంతో మంది కమిషనర్లు వస్తుంటారు.. పోతుంటారు.. దానం లోకల్ అంటూ సినీ డైలాగ్స్ వదిలారు దానం.అలా దానం రెచ్చిపోయినప్పటి నుంచి హైడ్రా దూకుడు మరింత పెంచింది. దానం నాగేందర్‌కు కూడా సీఎం అక్షింతలు వేశారనే టాక్ కూడా నడిచింది. ఇక సినీ నటుడు నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూల్చివేతతో బడాబాబుల్లో ఒక్కసారిగా హైడ్రా దడ మొదలైంది? ఈ విషయం రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ సంచలనంగా మారింది. ఆ తర్వాత నాగార్జున ఎన్ కన్వేన్షన్ ఇష్యూ లో స్టే ఇవ్వడంతో ఆ అంశం ఇప్పుడు కోర్టు పరిధిలో ఉంది.ఇక తాజాగా హైడ్రాపై మరో సీనియర్ కాంగ్రెస్ నేత కన్నెర్ర చేశారు. కేంద్ర మాజీ మంత్రి పల్లం రాజు సోదరులకు సంబంధించిన ప్రాపర్టీని కూడా హైడ్రా నేలమట్టం చేసింది. దీన్ని సీరియస్‌గా తీసుకున్న పల్లంరాజు .. తెలంగాణ సర్కారు తీరుపై గుర్రుగా ఉన్నారు. అవుటర్ రింగ్ రోడ్డుకు ఆనుకొని ఏడు ఎకరాల విస్తీర్ణంలో తన సోదరుడు ప్రసాద్ నిర్వహిస్తున్న స్పోర్ట్స్ విలేజ్‌ను ఎలాంటి నోటీసులు లేకుండా కూల్చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు పల్లం రాజు.నోటీసులు లేకుండా.. తమ వాదన వినకుండా ఏకపక్షంగా హైడ్రా వ్యవహరించడం బాధగా ఉందంటూ ట్విట్టర్ వేదికగా రియాక్ట్ అయ్యారు పల్లంరాజు. ఇదే విషయాన్ని పార్టీ అగ్రనాయకత్వం దృష్టికి తీసుకెళ్లారు. పార్టీలో ఎంతో సిన్సియర్‌గా, కేంద్ర మంత్రిగా పనిచేసి గౌరవప్రదంగా ఉన్న తమను అనవసరంగా రోడ్డు మీదకు లాగారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పల్లంరాజు. తమ కుటుంబానికి చెందిన స్థలంలో స్పోర్ట్స్ విలేజ్ ను నిబంధనల ప్రకారం అన్ని అనుమతులు తీసుకొని నిర్వహిస్తున్నా ఇలా చేయడం కరెక్ట్ కాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని పార్టీ అగ్ర నాయకత్వం రాహుల్ గాంధీ, పార్టీ సంస్థాగత వ్యవహారాల ఇన్‌చార్జ్ కేసీ వేణుగోపాల్, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలను కలిసి పల్లం రాజు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోందిమాజీ మంత్రి పల్లంరాజు చేసిన ఫిర్యాదుపై పార్టీ అధిష్టానం కూడా ఆరా తీసిందట. ఇంతకీ తెలంగాణలో ఏం జరుగుతోందని వాకబు చేసిందట. హైడ్రా పేరుతో ఏం చేస్తున్నారని ప్రభుత్వ పెద్దలతో కాంగ్రెస్ అధిష్ఠానం ఆరా తీసిందని పార్టీలో చర్చ జరుగుతోంది. అప్పటి నుంచే హైడ్రా నోటీసులు ఇవ్వడం ప్రారంభించిందనే టాక్ నడుస్తోంది. ఇక దీనికి తోడు గండిపేట, హిమాయత్‌సాగర్ చుట్టూ కాంగ్రెస్ ముఖ్యనేతల ఫామ్ హౌస్లు ఉండటంతో ఆయా నేతలు సైతం ఆందోళన చెందుతున్నారు.వీరి విషయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటారంటూ ప్రతిపక్షం తీవ్ర ఒత్తిడి చేస్తోంది. ఇదంతా ఒక ఎత్తయితే.. సకలం చెరువులో ఓవైసీ కుటుంబం నిర్మించిన కాలేజ్ ను ఎందుకు కూల్చడం లేదంటూ బిజేపీ ఏకంగా హైడ్రా కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేసింది. మరోవైపు అక్బరుద్దీన్ ఓవైసీ తనపై బులెట్ల వర్షం కురిపించండి.. కానీ తన కాలేజీల జోలికి వస్తే ఊరుకునేది లేదంటూ అల్టిమేటం జారీ చేశారు.ఇలా హైడ్రా దూకుడు ఇప్పుడు సీఎం రేవంత్ కు పులి మీద స్వారీలా మారింది. హైడ్రా చర్యలు ప్రభుత్వ పెద్దలకు పెద్ద తలనొప్పిగా మారాయి. విపక్షాల విమర్శలు, స్వంత పార్టీ నేతల ఒత్తిడితో సర్కారుకు హైడ్రా సెగ గట్టిగానే తగులుతోంది. మునుముందు ఈ వ్యవహారం ఎటు దారి తీస్తుందోనని ఆసక్తి నెలకొంది.

### రాష్ట్రంలో రూ.5,430 కోట్ల ఆస్తి నష్టం

పునరుద్ధించేందుకు అత్యవసర చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఇలాంటి సమయంలో రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాలని, కష్టాల్లో ఉన్న ప్రజల వద్దకు వెళ్లడం కేసీఆర్ బాధ్యతని తెలిపారు.ప్రజలకు కష్టం వస్తే ప్రభుత్వం కంటే ముందు ప్రతిపక్ష నేతలే ఎక్కడైనా వెళ్తారని అన్నారు. కానీ ఇక్కడ మాత్రం ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ మౌనముద్ర వహించారని, కేటీఆర్ ఎక్స్? ద్వారానే మాట్లాడతారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ అమెరికాలో ఉండి, ఇక్కడ మంత్రులు పట్టించుకోలేదని ఎలా చెబుతారని రేవంత్? మండిపడ్డారు. ప్రజలకు కష్టం వచ్చినా కేసీఆర్ స్పందించరని, కనీసం పలకరించరని విమర్శించారు. బీఆర్ఎస్ నేతల వైఖరి వల్ల ప్రజలు ఇంకా ఇబ్బంది పడుతున్నారని ధ్వజమెత్తారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ముందుకొచ్చి తనవంతు సాయంగా కొంత మొత్తం అందించడమే కాకుండా నైతిక మద్దతు ఇచ్చారని తెలిపారు. విపత్తుల వేళ గులాబీ నేతలు మాత్రం ప్రజలకు చిల్లిగవ్వ ఇవ్వరని దుయ్యబట్టారు. పైగా వరద సమయంలో బురద రాజకీయాలు చేస్తున్నారని తీవ్రంగా ధ్వజమెత్తారు.“ప్రధాన ప్రతిపక్ష నాయకుడు ప్రభుత్వాని కంటే ముందు ప్రజలు వద్దకు వెళ్లాలి. ప్రజా సమస్యలను ప్రభుత్వానికి నివేదించాలి. అవసరమైతే రాష్ట్ర సర్కార్?ను నిలదీసినా పర్వాలేదు. విపత్తులు వచ్చినప్పుడు అంతా కలిసిపనిచేయాలని కానీ ప్రజలకు కష్టం వస్తే ప్రతిపక్ష నేత కేసీఆర్ స్పందించక మౌనముద్ర వహిస్తున్నారు. రెండవది అమెరికాలో కూర్చొని ఎక్స్? వేదికగా స్పందించే కేటీఆర్?, ఖమ్మంలో ముగ్గురు మంత్రులు పట్టించుకోవడం లేదని ఎలా చెబుతారన్నారు

### మృతుల కుటుంబాలకు 25 లక్షల పరిహారం ఇవ్వాలి

హైదరాబాద్, సెప్టెంబర్ 2 చేగుంట : ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వరదల్లో చనిపోయిన వారికి రూ.25 లక్షలు ఇవ్వాలన్న రేవంత్‌రెడ్డి, ఇప్పుడు ఎందుకు ఇవ్వడం లేదని మాజీ మంత్రి హరీష్‌రావు ప్రశ్నించారు. వర్షాలు, వరదలతో 16మంది చనిపోయినట్టు ప్రభుత్వ లెక్కలు చెప్తున్నా మొత్తం 31 మంది చనిపోయినట్టు తమకు సమాచారం ఉన్నదని చెప్పారు.వరద సాయం చేయాలని కోరితే సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్‌పై బురద జల్లుతున్నాడని, ముఖ్యమంత్రి హోదాను దిగజార్చి విపత్తును కూడా రాజకీయం చేయడం దురదృష్టకరమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ‘దుఃఖంలో ఉన్న ప్రజలకు భరోసా కల్పించాల్సింది పోయి సీఎం ప్రతిపక్షాల మీదపడి ఏడుస్తున్నడు. రేవంత్‌రెడ్డి మాటలను ప్రజలు అసహ్యించుకుంటున్నరు. ఆయన చీఫ్ మినిస్టర్ కాదు.. చీప్ మినిస్టర్ అని మరోసారి నిరూపించుకున్నడు’ అంటూ ధ్వజమెత్తారు. ప్రతిపక్షాలపై నిందలు వేస్తూ ప్రభుత్వ వైఫల్యాలను సీఎం ఒప్పుకొన్నాడని దుయ్యబట్టారు. వర్షాలను లెక్కచేయకుండా ఏపీలో 74 ఏండ్ల సీఎం బయట తురుగుతుంటే, మన సీఎం ఇంట్లో ఫిడేల్ వాయించాడని ఎద్దేవాచేశారు. రాజకీయాలు పకనబెట్టి ప్రజలకు భరోసా ఇచ్చేలా మాట్లాడాలని సూచించారు. మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలోని ఐబీ గెస్ట్‌హౌస్‌లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డితో కలిసి హరీశ్ సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్లే ఇన్ని మరణాలు సంభవించాయని విమర్శించారు. వాతావరణ శాఖ ముందే హెచ్చరించినా ప్రభుత్వం మొద్దునిద్ర పోయిందని, ముందస్తు చర్యల్లో విఫలమైందని మండిపడ్డారు.ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు విఫలమయ్యారని, అక్కడ కాంగ్రెస్‌కు తొమ్మిది సీట్లిస్తే తొమ్మిది మందిని కూడా కాపాడలేక పోయారని ధ్వజమెత్తారు. ఖమ్మంలో సాయమడిగిన వరద బాధితులపై పోలీసులు లాఠీచార్జీ చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులమంతా కలిసి వరద బాధితులకు విరాళాలు అందిస్తామని చెప్పారు.

### ముంచుకొస్తున్న మరో తుపాన్

హైదరాబాద్ :మరో తుపాన్ తెలు గు రాష్ట్రాలపైకి ముంచుకు రాబోతోంది. తెలంగాణ లో మరో మూడురోజుల పాటు భారీ వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ నెల 5 నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతాన్ని ఆనుకొని వాయువ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది. రుతుపవన ద్రోణి జైసల్మే ర్, రైసేన్, చింద్వారా, తూర్పు విదర్భ ప్రాంతంలోనున్న వాయుగుండం కేంద్రం గుండా పొరుగున ఉన్న తెలంగాణ, మచిలీపట్నం మీదుగా వెళ్తుందని తెలిపింది. ఇది ఆగ్నేయ దిశగా తూర్పు మధ్య బంగాళాఖాతం వరకు ఉందని పేర్కొంది.మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.రాష్ట్రంలో సోమవారం పలు జిల్లాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో 25.4, సదాశివ్‌నగర్‌లో 24, నిజామాబాద్ జిల్లా తుంపల్లిలో 22.1 సెంటీమీటర్ల వర్షాపాతం రికార్డయ్యింది.ఉట్నూరులో 167 మి.మి, ఇంద్రవెల్లిలో 146, సిరికొండలో 120, ధర్మపురిలో 122, మేడిపల్లిలో 120, రాయ్‌కల్‌లో 120,మెట్‌పల్లిలో 119, సారంగపూర్‌లో 114,జైనూర్‌లో 178, పాపన్నపేటలో 152, ఆళ్లదుర్గలో 117, శంకరంపేటలో 113, కుల్చారంలో 104, పెంబైలో 145, లక్ష్మణ్‌చందలో 134, నిర్మల్ రూరల్‌లో 123, ఖానాపూర్‌లో 122, సిరికొండలో 172, ముప్కల్‌లో 130,మెండోరలో 105, ఎల్లారెడ్డిపేటలో 119, నారాయణపేట్‌లో 147, సిద్దిపేట రూరల్‌లో 146 మి.మి చొప్పున వర్షం కురిసింది.

అక్షర విజేత

# కేజీబీవీ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి, కార్యదర్శులు దాసరి ప్రశాంత్ డిమాండ్**

**అక్షర విజేత, కొమురవెల్లి:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొమురవెల్లి మండలం లో ఉన్న కేజీబీవీ సర్వే నిర్వహించడం జరిగింది. దాని అనంతరం ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కొమురవెల్లి మండలం లో ఉన్న కేజీబీవీ ప్రహరీ గోడలు నిర్మించాలని అటల్లాగే విద్యార్థులకు కాస్మెటిక్ ఛార్జ్ చాలా ప్రస్తుతం 100 రూపాయలు ఇస్తున్నారని దాన్ని 300 గా పెంచాలని వారు కోరారు. హిందీ సోషల్ సబ్జెక్టు టీచర్లని భర్తీ చేయాలని వారి డిమాండ్ చేశారు అట్లాగే తెలిపారు. మౌలిక వసూలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి కేజీబీవీ వెళ్లాలని సందర్శించి వారు తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించాలని



లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్, కొమురవెల్లి మండల అధ్యక్షురాలు అత్తిలి హారిక, సౌమ్య, కావ్య, మౌనిక పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా మారిన కొమురవెల్లి రోడ్డు

**రోడ్డు గుంతలమైన పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు**

**శ్రీ కొమురవెల్లి మల్లికార్జున గుడికి వచ్చే భక్తులకు ఇబ్బందులు**

**అక్షర విజేత, కొమురవెల్లి:** సిపిఎం కొమరవెల్లి మండల కమిటి ఆధ్వర్యంలో నిరసన అనంతరం సిపిఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ కొమరవెల్లి మండలం కేంద్రంలో రోడ్డు గుంతలయి తిమ్మారెడ్డిపల్లి కమాన్ దగ్గర నుండి కొమురవెల్లి వరకు, రోడ్డు పెద్ద గుంతలై ఆ రోడ్డు నుంచి కొమరవెల్లి గుంతల మయమై వచ్చే భక్తులకు ప్రమాదాలకు నిలయం కొమరవెల్లి టెంపుల్ అంటే ప్రమాదానికి నిలయం ప్రతిష్టలు రాకుండా చూడాలని ప్రభుత్వ ఆర్ఎంబి అధికారులు స్పందించి తక్షణం రోడ్డు మరవదులు చేపట్టాలని సిపిఎం విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. లేనిపక్షంలో కొమురవెల్లి మండల గ్రామ ప్రజలను ఏకం చేసి ప్రభుత్వాలపై పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తాడూరు రవీందర్, అత్తిని శారద, దాసరి ప్రశాంత్, మండల నాయకులు తేలు ఇస్తారి, తాడూర్ మల్లేశం, ఆముదాల రంజిత్ రెడ్డి, ఆరుట్ల రవీందర్, చుక్క ఎల్లయ్య, సార్ల యాదయ్య, తాడూరి భరత్ తదితరులు పాల్గొన్నారు.



# పాపన్నపేటలో వైభవంగా ఘనంగా గోపాల కాల్వలు

**భక్తిశ్రద్ధలతో ఉట్టికొట్టే కార్యక్రమం**

**అక్షరవిజేత,పాపన్నపేట**మండల కేంద్రమైన పాపన్నపేటలో శ్రావణ సోమవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గోపాల కాల్వలు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయాన్నే స్థానిక ఈశ్వరాలయంలో స్వామీవారికి లింగాభిషేకం, నవగ్రహపూజా, నైవేద్యం సమర్పణ,హరతి తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం గ్రామంలోని పురవీధుల గుండా గోపాల కాల్వలు ఊరేగించి ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. పురవీధులన్నీ భక్తి పారవశ్యంతో సంధడి నెలకొంది. భజన, భక్తిరసమయి గేయాలతో భక్తిశ్రద్ధలతో పాపన్నపేట మారుమ్రోగింది. అనంతరం ఈశ్వరాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పద్మశాలీ సంఘం నాయకులు కొడపాక శివశంకర్, తూర్పు నగేష్,



వలందేశీ శ్రీనివాస్, మల్లేశం, టైలర్ కిష్టయ్య, రంగయ్య, తూర్పు రాములు, కల్లేటి యుగంధర్, కొడపాక దుర్గేష్, పల్లె లక్ష్మణ్, పల్లె సంగమేశ్వర్,పల్లె రాములు,పల్లె రాజు, పడిగే శ్రీకాంత్,పల్లె దుర్గా ప్రసాద్,పల్లె సంతోష్ పాల్గొన్నారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జారే

**అక్షర విజేత అశ్వారావుపేట** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం లో మహానేత దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా ములకలపల్లి మండల కేంద్రంలోని వైఎస్ఆర్ విగ్రహానికి అశ్వరావుపేట ఎమ్మెల్యే జారి ఆదినారాయణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నడిగడ్డ సస్యశ్యామలంగా తీర్చి దిద్దాడనికి కృషి చేస్తున్న నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా రిజర్వాయర్ లు నిర్మాణం చేశారని, ప్రతి పేద కుటుంబానికి ఉచిత వైద్య సదుపాయం అందించారని ఆరోగ్య శ్రీ, విద్యార్థులకు ఫీజ్ రియంబర్స్ మెంట్ అందించారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన మహానాయకుడు పాదయాత్ర చేసి అధికారంలోకి తెచ్చిన నాయకుడు మాట తప్పను మడమ తిప్పను అంటూ ప్రజల వద్దకు ఎన్నో సంక్షేమ పథకాల తెచ్చిన ఆద్యుడు. ఒక్క మాటలో చెప్పాలంటే రియల్ లీడర్ అని ఆయన కొనియాడారు. అనంతరం ములకలపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది ఎలా పనిచేస్తున్నారు,



రోగులకు సరైన వైద్యం అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మందులు కొరత ఉందని సిబ్బంది తెలియజేయగా జిల్లా డిఎంహెచ్ఓ తో ఫోన్లో మాట్లాడి తక్షణమే మందులు సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్, మాజీ జడ్పిటిసి బత్తుల అంజి, అమర్నాథ్, కృష్ణ, పువ్వాల మంగపతి, కారం సుధీర్, గాడి తిరుపతిరెడ్డి, శనగపాటి అంజి, రవి ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మంగళవారం కళాశాలలకు సెలవు

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని పలు ప్రాంతాలు రోడ్లు తెగిపోవడం, బస్సులు నడిచే పరిస్థితి లేకపోవడం వల్ల మంగళవారం కూడా ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్ పాఠశాలలకు, కళాశాలలకు జిల్లా కలెక్టర్ సెలవు ప్రకటించారని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవికుమార్ ఒక ప్రకటమలో తెలిపారు. కావున ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు, విద్యార్థులు మంగళవారం కూడా సెలవుగా గమనించాలని తెలియజేశారు.

# మల్లికార్జున స్వామి దేవస్థానంలో శ్రావణమాసం ఆఖరి రోజు పూజలు

**అక్షర విజేత, కొమురవెల్లి:** కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో సోమవారం రోజున శ్రావణమాసం



ఆఖరి సోమవారం సందర్భంగా లోక కళ్యాణార్థం పూర్వ సాంప్రదాయ ప్రకారంగా సహస్ర బిల్వార్చన ఏకాదశ రుద్రాభిషేకము అన్న పూజా కార్యక్రమంలో ఆలయ ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకులు సురేందర్, శ్రీరాములు, అకౌంటెంట్ శంకర్ శర్మ, విద్యుత్ విభాగం ఏఈ భాస్కరరావు అర్చకులు వీరశైవ ఆగమ పాఠశాల విద్యార్థులు అధ్యాపకుడు, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు. పూజ అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.

# భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎస్సై జి వెంకట్ రెడ్డి**




**అక్షరవిజేత,చారకొండ:** భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వెంకట్ రెడ్డి సూచించారు.నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రంగనాథ్ ఆదేశాల అనుసారంచారకొండ ఎస్సై వెంకట్ రెడ్డి మండల ప్రజలకు సూచన చేశారు.గత మూడు రోజుల నుండి కురస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజల అప్రమత్తంగా ఉండి నాకు జాగ్రత్తలు పంచాలని, వాహనదారులు వాహనాలను కండిషన్లో ఉంచుకోవాలని, వాహన వేగము అతివేగం వెళ్లరాదని,లోతట్టు ప్రాంతాలకు(చెరువు,కుంటలు,వాగులు) ప్రజలు వెళ్లకుండా ఉండాలని,చెట్ల కింద నిల్చో రాదనిసూచించారు.పాతఇల్లు,కరెంటుస్తంభాలువద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ,అత్యవసర పరిస్థితుల్లో 100కు ఫోన్ చేయాలని మండలప్రజలకు సూచించారు.

# డ్రైనేజీ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

**అక్షర విజేత భద్రాచలం** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఐటిడిఏ రోడ్డు లో డ్రైనేజీ పనులను ప్రారంభించిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక వరద నీరు రోడ్ల పైకి రావడం వల్ల ప్రజలకు ఇబ్బంది జరుగుతుందని, ప్రతి ఒక్కరూ కూడా ఇల్లు కట్టుకునే సమయంలో డ్రైనేజీ కొరకు కొంత స్థలం కేటాయించి మిగతా స్థలంలో ఇల్లు నిర్మించుకోవాలని తెలియజేశారు.లేని పక్షంలో డ్రైనేజీ నిర్మించడానికి స్థలం లేక వర్షపు నీరు రోడ్ల పైకి వస్తుందని దానివల్ల అనేక ఇబ్బందులు, సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రావు, మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, భోగాల శ్రీనివాస్ రెడ్డి, అరికెల తిరుపతిరావు, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, రసమళ్ళ రాము.తదితరులు పాల్గొన్నారు.



అక్షర విజేత

## పునరావస కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే పాయం



అక్షర విజేత మణుగూరుభద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు లో మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో వరదలకు గురైన లోతట్టు ప్రాంత ప్రజలను మణుగూరు గౌట్ జూనియర్ కళాశాలలో పునరావస కేంద్రానికి తరలించినారు. పినపాక ఎమ్మెల్యే పాయంవెంకటేశ్వర్లు. పునరావాస కేంద్రాన్ని సందర్శించి బాధితులతో మాట్లాడి పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు భోజనాలు సదుపాయం చేసామని తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక వర్షపాతం నమోదయిందని బాధితులకు అన్ని సదుపాయాలు చూసుకోవాలని అధికారులనుఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షుడు పిరినకి నవీన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



అక్షర విజేత అశ్వారావుపేట భద్రాద్రికొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వర్యులు జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్. జన్మదినం సందర్భంగా అశ్వారావుపేట జనసేన పార్టీ నియోజకవర్గ అసెంబ్లీ ఇన్చార్జి దేగల రామచంద్రరావు ఆధ్వర్యంలో. సోమవారం,అశ్వారావుపేట మండలంలో మారు మూల నివసిస్తున్న పెదమిద్ది గ్రామంలో సుమారు ఇరవై ఐదు కుటుంబాలకు అర్థికసాహాయంగా నిత్యవసర వస్తువులు,సరుకులు, దుపట్లు పంపిణీ చేయడం జరిగింది,అనంతరం అక్కడే చిన్నపిల్లల తో కేక్ కట్టింగ్ చేసి, చాక్లెట్ లు, బిస్కట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మండల ప్రెసిడెంట్ ఇస్లావత్ వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి మల్లం రామకృష్ణ, మండల వైస్ ప్రెసిడెంట్ గుమ్మల్ల పోసి ,టౌన్ ప్రెసిడెంట్ దామేర బాబీ,క్రాంతి కుమార్,సాయి,వంశి మరియు జనసైనికులు పాల్గొన్నారు

## నిరుపేదల సంక్షేమానికి పెద్దపీట వేసిన నేత రాజశేఖర్ రెడ్డి

అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధిమాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కాగజ్ నగర్ పట్టణ కేంద్రంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లుఆర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. ఆ మహనీయుని సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు. ఆనాడు రూపాయి డాక్టర్ గా పేరు పొంది నిరుపేదల సంక్షేమానికి పెద్దపీట వేశారని అన్నారు.



### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మణుగూరు ను సందర్శించి

# బాధితులకు భరోసా ఇవ్వాలి

ఐ ఎఫ్ టి యు నాయకుల మంగీలాల్ విజ్ఞప్తి

అక్షర విజేత మణుగూరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం.భారీ వర్షాలు ఎన్నడూ లేని విధంగా మణుగూరును ముంచెత్తయని తెలంగాణ ముఖ్యమంత్రి మణుగూరును సందర్శించి ప్రజలకు భరోసా ఇవ్వాలని. ఐ ఎఫ్ టి యు నాయకులు ఆంగోత్ మంగీలాల్ కోరారు. సోమవారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ మణుగూరు ప్రజలు కనీ వినీ ఎరగని రీతిలో వరద ముంపునకు గురయ్యారని. మణుగూరు చరిత్రలోనే ఇంత వరద తొలిసారని వాతావరణం విశ్లేషకులు చెబుతున్నారని. ఆకాశంలో మబ్బులు పడుతున్నాయంటే మణుగూరు ప్రజల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని నిన్నటి విపత్తు ప్రజల్లో అంతటి ప్రభావాన్ని చూపించిందని. నష్టం అంచనా చెబితే అర్థం అయ్యేది కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.మణుగూరు సందర్శిస్తే మాత్రమే మణుగూరు ప్రజల వరద ముంపు బాధలు అర్థమవుతాయని. వీలైనంత త్వరగా మణుగూరు సందర్శించి వరద ముంపు బాధితులకు అండగా నిలవాలని, బాధితుల కన్నీరు తుడవాలని, అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని. ఆయన కోరారు. అననుకూల వాతావరణ పరిస్థితులలో సైతం పోలీస్.రెవెన్యూ, విపత్తు నిర్వహణ, ఇతర



శాఖలు స్వచ్ఛంద సంస్థలు రాజకీయ నాయకులు సైతం కాపాడటం. బాధితులకు అండగా నిలబడటం నిరాశ్రయులకు అన్న పానీయాలు అందజేయటం లో కూడా మణుగూరుకున్న ప్రత్యేకతను మరోసారి నిరూపించాలని. ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆపదలో ఆదుకున్న వాడే దేవుడని వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కే గురుమూర్తి, కే నాగేశ్వరరావు, మెట్ల సాంబయ్య, అయితన బోయిన గోపి, కుంట నాగరాజు, ఇలబోయిన శంకర్, కుంజ శ్రీనివాస్, గోవిందా నాగేశ్వరరావు, షేక్ రజబ్ అలీ, చినబాబు, అశోక్, బత్తుల నాగే శ్వరరావు, కుంజా సాయి, సున్నం ఆంజనేయులు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండండి

-యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టండి

-నిజామాబాద్, జగిత్యాల్ కలెక్టర్లకు లేఖ రాసిన ఎంపీ అర్వింద్

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : జిల్లాలో గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలపై నిజామాబాద్, జగిత్యాల జిల్లాల కలెక్టర్లకు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి లేఖ రాసారు. లేఖలో జిల్లాలో ఇప్పటికే పనిచోట్ల రోడ్లు తెగిపోయి రాకపోకలకు అంతరాయం కలుగుతుందని, మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్ ఆర్ అండ్ బి, పోలీస్, విద్యుత్, ఆరోగ్య శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని, ఎక్కడ కూడా ప్రాణ నష్టం జరగకుండా తగు చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా 40 గేట్లు తెరిచినందున మత్సకారులు, జాలర్లను అప్రమత్తం చేయాలని, నిరాశ్రయులైన



లోతట్టు ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రాలకు తరలించి, వారికి కనీస సౌకర్యాలు అందజేయాలని కోరారు. మరోవైపు ప్రజలంతా కూడా జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయట తిరగవద్దని ఆయన కోరారు. వ్యవసాయ మోటర్ల వద్ద రైతులు జాగ్రత్తగా ఉండాలని, గోదావరి పరివాహక గ్రామాల మత్సకారులు, జాలర్లు చేపల వేటకు వెళ్లకుండా ఉండాలని, ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే భారతీయ జనతా పార్టీ శ్రేణులు సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆయన కోరారు.

# మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కిక్కిరిసిన రోగులు

అక్షర విజేత, ఆర్మూర్ : జగిత్యాల జిల్లా ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో గల వంద పడకలప్రభుత్వ ఆసుపత్రిని, బాల్కొండ నియోజకవర్గంలోని మోర్తాడ్ లో గల 30 పడకల ఆస్పత్రిని కోరుట్ల నియోజకవర్గంలోని మెట్ పల్లి ప్రభుత్వ 30 పడకల ఆసుపత్రిని,



సోమవారం నిజామాబాద్, జగిత్యాల జిల్లా కు చెందిన ధర్మ సమాజ పార్టీ ఆయా జిల్లాలనాయకులు బొబ్బిలి కిషోర్, గంగారాజం, తాండ్ర అజయ్, బొబ్బిలి శ్రీకాంత్, కాలేశ్వరం రాకేష్, నరసయ్య ముదిరాజ్, నిజాంబాద్ జిల్లా నాయకులు, మోర్తాడ్ మండల నాయకులు ఉమేష్ మహారాజ్, అంగోలి మాల, నరసయ్యలు సందర్శించి ఆయా ప్రభుత్వ ఆస్పత్రులను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా నిజామాబాద్, జగిత్యాల జిల్లా ధర్మ సమాజ పార్టీ నాయకులు మాట్లాడుతూ, మోర్తాడ్, ఆర్మూర్, మెట్ పల్లి ప్రాంతాలలో గల ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు పూర్తిస్థాయిలో రోగులకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్నారని వారు పేర్కొన్నారు. మెట్ పల్లి 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో, 30 పడకలు ఉండగా 150 మంది రోగులు చికిత్స నిమిత్తం విచ్చేసి పడకలు లేకపోవడంతో, క్రింద నేల మీదనే వైద్య చికిత్సలు మెట్పల్లి ప్రభుత్వ వైద్యులు అందిస్తున్నారు. మెట్ పల్లి 30 పడకల ఆస్పత్రిలో అన్ని సౌకర్యాలు, పూర్తిస్థాయి వైద్యులు వైద్య సిబ్బంది, లేబరేటర్, అందుబాటులో ఉన్నాయి. రోగులతో మెట్పల్లి ప్రభుత్వ ఆస్పత్రి అధికంగా ఉండడంతో పడకలు సరిపోక నేల మీదనే, వర్షాల మధ్య చికిత్సలు చేయవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో మెట్పల్లి ప్రాంతంలో 70పడకల ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణం పనులు చేపట్టినప్పటికీ సకాలంలో పూర్తిగాకపోవడంతో పాత ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. చిత్తశు ద్ధి లేని అధికారులు, గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఈ వర్షాకాలంలో మెట్పల్లి ప్రభుత్వ పాత ఆస్పత్రిలో రోగులు ఎన్నో అవస్థల మధ్య చికిత్సలు చేయించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. మెట్పల్లి ప్రభుత్వ ఆసుపత్రి శిథిలవస్థకు చేరడమే కాకుండా, పెచ్చులు ఉడిపడుతున్నాయని, కూలిపోవడానికి సిద్ధంగా ఉందని, జగిత్యాలజిల్లా ఉన్నత అధికారులు పర్యవేక్షించకపోవడం, ఉన్నత స్థాయి అధికారులనిర్లక్ష్యం కారణంగా రోగులు అవస్థలు పాలవుతున్నారన్నారు. గత ప్రభుత్వ పాలనలో మెట్పల్లిలో 70 పడకల ఆస్పత్రి నిర్మాణం చేపట్టినప్పటికీ, జిల్లా ఉన్నత వైద్యాధికారులు, కాంట్రాక్టర్ తో ముడుపులు తీసుకోవడం వల్ల నూతన ప్రభుత్వం ఏర్పడినప్పటికీ పనులు పూర్తికాక పోవడం వల్ల ధర్మసమా పార్టీ ఆయా జిల్లాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని నూతన ప్రభుత్వ హయాంలోనైనా అర్ధాంతరంగా నిలిచిపోయిన 70 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. మెట్పల్లి ఆస్పత్రిలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు ప్రభుత్వ ఆస్పత్రిలో గల రోగులకు అందించే భోజనాన్ని, వైద్యులు రోగులకు అందించే చికిత్స విధానాన్ని, మందులు పూర్తిస్థాయిలో ఆస్పత్రిలో పరిశీలించగా అన్ని సౌకర్యాలు ఉన్నట్లు తెలిపారు. మెట్ పల్లి లో అర్ధాంతంగా నిలిచిపోయిన 70 పడకల ప్రభుత్వ ఆస్పత్రిని వెంటనే పనులు పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని, నూతన ప్రభుత్వ ఆస్పత్రి భవనం రోగులకు అందుబాటులోకి తీసుకురావాలని, లేకుంటే జిల్లాల ఉన్నత అధికారులకు, రాష్ట్ర ప్రభుత్వానికి వినత్ పత్రాలు అందజేస్తామని, అప్పటికి అధికారులు సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళన చేపడుతామని ధర్మ సమాజ్ పార్టీ రెండు జిల్లాల నాయకులు హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో గల ప్రభుత్వ ఆస్పత్రులను సందర్శించి, సమస్యలను తెలుసుకొని నివేదికను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని ఆయా జిల్లాల ధర్మ సమాజ్ పార్టీ నాయకులు నిజాంబాద్, జగిత్యాల జిల్లా ల ధర్మ సమాజ పార్టీ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత
తెలుగు జాతీయ దినపత్రిక
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

-మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్



అక్షర విజేత, ఆర్మూర్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల, ముఖ్యంగా నిజామాబాద్ జిల్లాలో, బాల్కొండ నియోజకవర్గంలో ఎడతెరిపి లేకుండ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో బాల్కొండ నియోజకవర్గంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బయటకు వెళ్ళవద్దని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్లి తమ పనులు చేసుకుని క్షేమంగా ఇంటికి తొందరగా చేరుకోవాలని ఆయన సూచించారు. గత నాలుగేళ్లు పాల్గొనడంలో భారీ వర్షాలు కురిసినందున, అట్టి అనుభవాలను దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్ని శాఖల అధికారులకు ఆదేశించారు. బాల్కొండ నియోజకవర్గంలో భారీ వర్షాల వల్ల ఇబ్బందులకు గురవుతున్న ప్రాంతాలను గుర్తించి, అక్కడి ప్రజలను అప్రమత్తం చేయాలని, శిథిలవస్థకు , పాత ఇండ్లలో నివాసముంటున్న కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి, సురక్షిత ప్రాంతాలకు తరలించి అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆయా గ్రామాల ప్రజల ఆస్తులనష్టం, ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు అధికారులు చేపట్టాలన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గోదావరి నది వైపు సమీప ప్రాంతాల గ్రామాల ప్రజలు చేపలు పట్టడానికి, మేకలు గొర్రెలు మేపడానికి వెళ్లవద్దని, గోదావరి పుష్కరాల ప్రాంతాల వద్దకు భక్తులు గాని ఆయా గ్రామాల ప్రజలు గాని గోదావరి నది వైపువైపు వెళ్ళవద్దని ఎమ్మెల్యే తెలియజేశారు. చెరువులు, కుంటలు తెగిపోయే ప్రమాదం ఉంటే వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే రైతులు వ్యవసాయ కులాలకు వెళ్ళవద్దని, స్తంభాలను తడిసిన విద్యుత్ స్తంభాలను పిల్లలుగాని, మహిళలు గాని, ఎవరు ముట్టుకోవద్దని ఎమ్మెల్యే సూచించారు. వాగులు, వంకలు, ఒర్రెలు, చెక్ డ్యాములు పొంగి ప్రవహిస్తున్నాయని అటువైపుగా ప్రజలు వెళ్ళవద్దని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కోరారు. విద్యుత్ స్తంభాలు విరిగిపడిపోతే వెంటనే ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే విద్యుత్ అధికారులకు సూచించారు. ఆయా గ్రామాల్లోని, మండల కేంద్రాల్లోని బి.ఆర్.ఎస్ నాయకులు ఆయా గ్రామాల్లో అందుబాటులో ఉంటూ ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా, నీటి ప్రాంతాలకు వెళ్లకుండా చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి ,బాల్కొండ ఎమ్మెల్యే, వేముల ప్రశాంత్ రెడ్డి నాయకులకు కార్యకర్తలకు ఆదేశాలు జారీ చేశారు.ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి, కృషి చేస్తానని, ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమాలు చేసిన అన్ని విధాలుగా సౌకర్యాలు, సహకారాలు అందిస్తానని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు తెలియజేస్తూ మనోధైర్యం అందజేశారు.

# నిండుకుండలా మారిన శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్

-40గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులుతున్న అధికారులు



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మెండోరా మండలంలోని ఉత్తర తెలంగాణ వరప్రదాయని అయినా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతం నుండి, మరోవైపు భారీ వర్షాల వల్ల వర్షపు నీరు వచ్చి చేరడంతో ఎస్సారెస్పీ డి.ఈ శ్రీనివాస్, ఏఈ లు ఎస్సారెస్పీ అధికారులు, సోమవారం 8గేట్లను ఎత్తి నీటిని దిగువ ప్రాంతానికి వదిలారు. ప్రస్తుతం శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి 195 వేల 767 క్యూసెక్కుల యువ ప్రాంతం నుండి వస్తుండడంతో మళ్లీ రెండో విడత 26 గేట్లను ఎత్తి దిగువన గోదావరి నదిలోకి నీటిని వదిలారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 72.6 టీఎంసీల నీరు నిల్వ ఉందని అధికారులు తెలిపారు. వర్షపు నీటితో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిండుకుండలా మారిన నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా మూడవ విడత ఎస్సారెస్పీ ఎగువప్రాంతం నుండి అధిక వర్షం, వరద నీరు ప్రాజెక్టులకు వస్తున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యలు భాగంగా 40గేట్లు ఎత్తివేసి ఇవ్వాలా దిగువన గల గోదావరి నది పరివాహ ప్రాంతంలోకి నీటిని వదిలారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ద్వారా 40గేట్లు ఎత్తివేసి దిగువ ప్రాంతంలో గల గోదావరి నదిలోకి నీరు వదలడంతో, గోదావరి నదిపరివాహ ప్రాంతంను ఆనుకొని ఉన్న ఆయా గ్రామాల ప్రజలను, అన్ని శాఖల అధికారులు అప్రమత్తమై గోదావరి నది పరివాహకప్రాంతాల ఆయా గ్రామాల ప్రజలు, చేపలు పట్టేటివారు, గొర్రెలు మేకలు మేపేవారు అటువైపు వెళ్ళకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఎస్సారెస్పీ డిఈ శ్రీనివాస్, ఏఈ లు నది పరివాహ ప్రాంతాల మండలాల, డివిజన్ ల అధికారులకు అప్రమత్తం చేయాలని, కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలని, వివిధ శాఖల అధికారులకు ఆదేశాలు జారీచేసి, అప్రమత్తం చేయాలని శ్రీరామ్ ప్రాజెక్టు డిఈ శ్రీనివాస్ వివిధ శాఖల సంబంధిత అధికారులను కోరారు.

# బాల్కొండలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్దంతి వేడుకలు

అక్కడ విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం ముప్కాల్ మండలంలోని రెంజల్ గ్రామంలో మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమ్మడి ఏపీ, తెలంగాణ రాష్ట్రాల దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకల కార్యక్రమాన్ని నిర్వహిస్తూ నేపథ్యంలో విత్తన అభివృద్ధి రాష్ట్ర చైర్మన్ రమేష్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, అన్వేష్ రెడ్డి తో పాటు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యంరెడ్డి, డిసిసి డెలిగేట్ ఉపాధ్యక్షులు గడ్డం చిన్నారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు కార్యకర్తలు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి, పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం రెంజర్ల గ్రామంలో రైతు వేదిక భవనంలో రైతు రుణమాఫీలో ఉన్న లోపాలను స్థానిక ఏఈఓ నరేష్ను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, రైతు కుటుంబాల సర్వే పూర్తి స్థాయిలో నిర్వహించి, అర్హులైన ప్రతి ఒక్కరికి రెండు లక్షల రుణమాఫీ అందించేలా వ్యవసాయ అధికారులు రైతులకు అందేలా కృషి చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఆన్వేష్ రెడ్డి ఆదేశించారు.



# జల్పల్లి మున్సిపాలిటీలో పర్యటించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



అక్షర విజేత మహేశ్వరం తెలంగాణ రాష్ట్రంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మహేశ్వరం నియోజకవర్గం పరిధి జల్పల్లి మున్సిపాలిటీ,..ఉస్మాన్ నగర్ లో జల్పల్లి మున్సిపల్ చైర్మన్, కమిషనర్, స్థానిక నాయకులతో కలిసి పర్యటించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసన సభ్యురాలు. సబితా ఇంద్రారెడ్డి. మాట్లాడుతూ భారీ వర్షాలు ఇంకా రెండు రోజులు ఉన్నందువలన ప్రజల అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప ఎవరూ బయటికి రావద్దని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు భద్రాద్రి కొత్తగూడెం సమగ్ర స్వరూపం గ్రంథం ఆవిష్కరణ




అక్షర విజేత అశ్వారావుపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట తెలంగాణ సారస్వత పరిషత్తు,హైదరాబాద్ వారు తెలంగాణ 33 జిల్లాల చరిత్ర, సంస్కృతి, కళలు, భాష, సాహిత్యం మొదలైన అంశాలపై వెలువరిస్తున్న సమగ్ర స్వరూప గ్రంథాల పరంపరలో రూపొందించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్ర స్వరూపం 3 వ తేదీ మంగళవారం ఉదయం 10:30 కు కొత్తగూడెం ఆనందఖని లోని టీచర్స్ ట్రైనింగ్ సెంటర్లో ఆవిష్కృతం కానుంది. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా విచ్చేసి గ్రంథాన్ని ఆవిష్కరిస్తారని పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య ,జిల్లా సమగ్ర స్వరూపం గ్రంథం కన్వీనర్ డాక్టర్ సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు.వ్యాసకర్తలు, సాహిత్యాభిమానులు, కవి రచయితలు సకాలంలో కార్యక్రమానికి హాజరు కావాలని వారు కోరారు.

# కాగజ్ నగర్ ఆలయంలో మంచు శివలింగం



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధికాగజ్ నగర్ పట్టణంలోని హనుమాన్ ఆలయంలో భక్తుల సహకారంతో ఆలయ అర్చకులు మంచు శివలింగాన్ని తయారు చేశారు. శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో భక్తుల కోసం మంచి శివలింగాన్ని తయారుచేసి భక్తులకు దర్శనం కల్పించారు. మంచు శివలింగాన్ని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చి వచ్చి ప్రత్యేక పూజలు చేశారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఘన నివాళి

అక్షరవిజేత కోదాడ. స్వర్గీయ ప్రియతమ నాయకులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కోదాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు స్థానిక ప్రమీల టవర్ ఎదురు గా ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు పాల్గొని ఆయన విగ్రహానికి గజమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన చేసిన సేవలను కొనియాడారు పేదలకు ఆరోగ్యశ్రీ బీద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ పథకాలతో రాష్ట్రాన్ని పరిపాలించిన గొప్ప నాయకుడని కొనియాడారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఎండి ఫాతిమా కాజా మొయినుద్దీన్, నెమ్మాది దేవమని ,రావెళ్ళ కృష్ణారావు, వేమూరి విద్యాసాగర్, మేకపోతుల సత్యనారాయణ, చందు సత్యనారాయణ, చింతపండు నరసింహారావు, పసుపులేటి నరసింహారావు, పోతురాజు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## జంట జలాశయాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ శశాంక

**అక్షర విజేత రాజేంద్రనగర్** ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు జంట జలాశయాలకు వచ్చి చేరుతున్న వరద



నీరు దీంతో రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి రాజేంద్రనగర్ గండిపేట్ ఎమ్మార్వోలు బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ నార్సింగ్ మున్సిపల్ కమిషనర్లతో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు ఈ మేరకు ఆయన అధికారులను వరద పై అడిగి తెలుసుకున్నారు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఎప్పటికప్పుడు వరదపై సమీక్ష జరపాల్సిన జలపాలని అధికారులను సూచించారు ఇలాగే వరద కొనసాగితే ఏ క్షణానైనా జంట జలాశయాల గేట్లను వదిలి మూసిలోకి దిగువ ప్రాంతాలకు వరద నీరును వదిలే అవకాశం ఉందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు రెవిన్యూ అధికారులు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల గుండెల్లో నిలిచిన ఏకైక నేత వైయస్సార్

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ ప్రజా భవనంలో తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మండలాల, గ్రామాల కాంగ్రెస్ నాయకుల సమక్షంలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి దివంగత నేత, ఉమ్మడి రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి జ్యోతిని వెలిగించి, పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ అన్ని వర్గాల ప్రజలకు అందించిన పథకాలు, చేసిన సేవలు మరువలేనివని, రెండు రాష్ట్రాల ప్రజల గుండెల్లో నిలిచిన ఏకైక నేతని ఆయన కొనియాడారు. వైయస్సార్ బాటలోనే రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ధైర్యంగా ముందుకు సాగుతూ రాష్ట్ర అభివృద్ధికి, అన్నివర్గాల ప్రజలకుసంక్షేమ పథకాలు అందిస్తూ అమలు చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల, గ్రామాల, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన ప్రసిద్ధి ఉమామహేశ్వర ఆలయం

**అక్షర విజేత, నందిపేట్ :** నందిపేట్ మండలం ఉమ్మెడ గ్రామ శివారులో గల ప్రసిద్ధి చెందిన ఉమామహేశ్వర ఆలయం ఎగువ నుంచి గోదావరి నదీకి భారీ వరద నీరు చేరడం వల్ల నీటిలో మునిగింది. వరద నీరు ఎక్కువగా ప్రవహించడం వల్ల అక్కడికి ఎవరు వెళ్ళవద్దని ముత్యకారులకు, గొర్ల కాపరులకు, ప్రజలకు అధికారులు హెచ్చరించారు.



# కోదాడ పట్టణంలో పర్యటించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి.

**అక్షరవిజేత కోదాడ**సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో గత రెండు రోజులు నుండి భారీగా కురిసిన వర్షాలు కారణంగా కోదాడ పట్టణంలో షాపులు, ఇండ్లు, డ్రైనేజీలు ,పలు రోడ్లు దెబ్బతిన్నాయి. ఈరోజు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పట్టణంలోనీ శ్రీరంగాపురం , 19వ వార్డులోని దెబ్బతిన్న రోడ్లను, డివైడర్లను, గఫూర్ మేస్త్రి ఇంజనీరింగ్ వర్క్ షాపును, కోదాడ నుండి హుజూర్నగర్ వెళ్లే రోడ్లో గల కాలువలో కార్లు, ఆటోలు కొట్టుకొని పోయి ఇద్దరు వ్యక్తులు మరణించడం జరిగింది. జరిగిన సంఘటన గురించి అడిగి తెలుసుకుని, పరిస్థితులను పరిశీలించారు. ప్రకృతి వైపరీత్యం వల్ల జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. మరమ్మత్తుల విషయమై తక్షణమే చర్యలు చేపడతామని అన్నారు. రాబోయే రెండు రోజులు వర్షం పడే అవకాశం ఉంది ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపాలిటీ చైర్మన్ సామినేని ప్రమీల రమేష్, కమిషనర్ రమాదేవి, లక్ష్మారెడ్డి, వంగవీటి రామారావు, కందుల కోటేశ్వరరావు,కొల్లా లక్ష్మి కోటిరెడ్డి, షాబుద్దీన్, గంధం యాదగిరి, గఫూర్ మేస్త్రి, కోదాడ పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







# నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా అధికారులంతా చర్యలు తీసుకోవాలి

-అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సహాయ చర్యలు చేపట్టాలి

-అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఒక అన్నారు. డివిజన్ లలో నాళాలు, డ్రైనేజీ పొంగుపొర్లుతున్నందున చిన్నారులను, వృద్దులు బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా అధికారులంతా చర్యలు తీసుకోవాలని, రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తుండటంతోపాటు మరో 24 గంటలపాటు అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరించిన నేపథ్యంలో లోతట్టు ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. నిజామాబాద్ నగరంలో డ్రైనేజీ పొంగిపొర్లుతున్నాయని, ఇటువంటి సమయంలో త్రాగునీరు కలుషితం అయ్యే అవకాశం ఉన్నందున జాగ్రత్త తీసుకొని స్వచ్ఛమైన త్రాగు నీరు అందించేల చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు, మునిసిపల్ శాఖలను కోరారు. ఈదురు గాలుల వలన చెట్లు, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగల పట్ల



జాగ్రత్తగా ఉండాలని, శిథిలావస్థలో ఉన్న గృహాలలో ఉంటున్న వారు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాలకు దూరంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలని,ఏవైనా ప్రమాదం జరిగే విద్యుత్ స్తంభాలు ఉంటే వాటి వద్ద సూచికలు ఏర్పాటు చేయవలసిందిగా విద్యుత్, మునిసిపల్ శాఖలకు విజ్ఞప్తి చేశారు. విషజ్వరాలు ప్రభాలుతున్న సమయంలో వైద్య, ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, రోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మందుల కొరత, డాక్టర్ కొరత లేకుండా చూడాలని వైద్య అధికారులకు విజ్ఞప్తి చేశారు. మునిసిపల్ శానిటేషన్ సిబ్బంది నిల్వ ఉన్న వర్షపు నీటిని, కలుషిత నీటి వ్యర్థలను తొలగించాలని, కాలనిలో దోమల నియంత్రణకు ఆయిల్ బాల్స్, స్ప్రే చేయాలనీ విజ్ఞప్తి చేసారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ సహాయ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు. నగర వాసులకు ఎటువంటి ఇబ్బంది ఉన్న అర్బన్ క్యాంపు ఆఫీస్ నెంబర్ 8309038027కు, అలాగే జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 08462-220183 వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు.

# గజ్వేల్ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం అందిస్తా

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కష్టపడే కార్యకర్తలకు పార్టీలో సముచిత గౌరవం

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**అక్షర విజేత గజ్వేల్ :** గజ్వేల్ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి నేతృత్వంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, సర్దార్ ఖాన్, తంజిముల్ మజీద్ కమిటీ చైర్మన్ మథిన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పార్టీ శ్రేణులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి తాను తప్పకుండా హాజరవుతానని స్పష్టం చేశారు. అలాగే కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పంట రుణమాఫీ, 6 గ్యారంటీలతో పాటు ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం చేయాలని సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గజ్వేల్ కాంగ్రెస్ పార్టీకి అడ్డాగా నిరూపించాలని కోరారు. ముఖ్యంగా కష్టపడే ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత గౌరవం, గుర్తింపు ఉంటుందని తెలిపారు. గజ్వేల్ తో తనకు ఎంతో అనుబంధం ఉందని, అలాగే అక్కడి సమస్యల పరిష్కారంలో తన వంతు భాగస్వామ్యం తప్పకుండా ఉంటుందని పేర్కొన్నారు. అవసరమైన పక్షంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరీ చేయించుకుందామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు ఉప్పల శ్రీనివాస్ గుప్త, హరినాథ్ గుప్త, మహంకాళి శ్రీనివాస్ గుప్త, యాదగిరి, డాక్టర్ వహీద్, రామా గౌడ్, వెంకటస్వామి, నర్సింహ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నేతలు సుభాష్ చంద్రబోస్, సమీర్, రాములు గౌడ్, జహీర్, గాడిపల్లి శ్రీనివాస్, ఎక్బాల్, శివారెడ్డి, బలరాం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అక్షర విజేత, మోర్తాడ్ :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాల్కొండ నియోజకవర్గ ధర్మ సమాజ్ పార్టీ మోర్తాడ్ మండల అధ్యక్షులు ఉమేష్ మహారాజ్ కోరారు. బాల్కొండ నియోజకవర్గంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ఆత్యవసమైతే తప్పా బయటకు రాకుడని, ప్రయాణాలు కూడా వాయిదా వేసుకోవాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో జనజీవనానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. మరో ఐదు రోజులపాటు భారీ వర్షాలు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఎలాంటి పరిస్థితులనైనా ఎదురుకోవడానికి అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఇక కాలువలు, వరదలు వచ్చే పరివాహక ప్రాంతంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



# రోడ్డు, వంతెనను పరిశీలించిన మోర్తాడ్ ఎస్సై

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండలంలోని కోనాపూర్ లో గల రాళ్లపల్లి ప్రాజెక్టు ప్రవాహాన్ని, కోనాపూర్ గ్రామ రాకపోకలను, కోలాపూర్ కు సమీపంలో గల టీజీ తాండాను మోర్తాడ్ మండల ఎస్సై, భూపల్లి విక్రమ్, పోలీసులు సందర్శించి పరిశీలించారు. రాళ్లపల్లి ప్రాజెక్టు నీటి ప్రవానికి కోలాపూర్ వెళ్లే మార్గమధ్యంలో గల వంతెన లో చెట్లు, పిచ్చి మొక్కలు, రాళ్లతో నిండిపోయి వర్షపు నీటి ప్రవాహం వంతెన పైనుంచి ప్రవహించడం వల్ల రాకపోకలు నిలిచిపోయాయి. వెంటనే మోర్తాడ్ ఎస్సై, పోలీసులు వంతెనలో గల రాళ్లను, పిచ్చి మొక్కలను, చెట్లను తొలగించి నీటి ప్రవాహం వంతెన ద్వారా వెళ్లేలా కృషి చేసి, రాకపోకలకు సౌకర్యం కల్పించారు. కోనాపూర్ సమీపంలో గల టిజీ తండాలో వర్షపు నీటి ప్రవాహానికి రోడ్డు కోతకు గురైంది. ఎస్సై. పోలీసులు స్పందించి తాండావాసులతో చర్చించి రాకపోకలు చేపట్టవద్దని




కోత గురైన రోడ్డు విషయమై, సంబంధిత ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ, తాసిల్దార్ కు సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండల ఎస్సై భూపల్లి విక్రమ్, పోలీసులు, హెూంగార్డులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లపల్లిలో మహానేత డాక్టర్ వైస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

**అక్షర విజేత మహేశ్వరం** మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి, వర్ధంతి సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం మైనార్టీ సెల్ చైర్మన్ యూసుఫ్ ఖాద్రి, ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీ లోని పలు కాలనీలు వరదల కారణంగా నిటమునిగిన కుటుంబాలకు బియ్యం నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు దేప భాస్కర్ రెడ్డి,గ్రేటర్ హైదరాబాద్ మైనార్టీ సెల్ చైర్మన్ హర్షద్ షేక్, ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి, మాట్లాడుతూ. వరదల కారణంగా నష్టపోయిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు.వరదల కారణంగా జీవనాపాది కోల్పోయిన ఇతర బాధితులను ఆదుకునే విధంగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అంటున్నారు..సుమారు 100 కుటుంబాలకు నిత్యవసర సరుకులను యూసుఫ్ ఖాద్రి అందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు



నల్లెంకి ధనరాజు గౌడ్,రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మాస్న రవి కుమార్ వార్డు కౌన్సిలర్ యాదగిరి, జంగారెడ్డి, జల్ పల్లి మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పజిల్ ఖాద్రి, సయ్యద్ అలీ పాషా, సుమన్, కుస్రో, మహబూబ్,షారుఫ్, అఫ్జల్, ముస్తఫా మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# పుష్కర ఘాట్ రోడ్లను పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి

**అక్షర విజేత, ఏర్గట్ల :** బాల్కొండ నియోజకవర్గం ఏరుగట్ల మండలం భారీ వర్షాల్లో నేపథ్యంలో, ఎగువ నుంచి వర్షపునీరు నీరు రావడం వలన శ్రీరామసాగర్ ప్రాజెక్టు పూర్తిగా నిండడంతో దిగువకు నీళు విడుదల చేసిన విషయాన్ని తెలుసుకొని, మెండోరా మండల్ సావెల్ గ్రామంలో సాంబయ్య ఆశ్రమ వద్ద గోదావరి నదిలో ముగ్గురు సాధువులు సంతోష్, నారాయణ, ముత్తెన్న, మహారాష్ట్రకు చెందిన వాళ్లుగా గుర్తించి వారితో పాటు 9ఆవులు,ఒక గుర్రం చిక్కుకున్న వాళ్లను రక్షించడానికి ఎన్టీఆర్ ఆఫ్ సిబ్బంది, పోలీస్ శాఖ ఏర్గట్ల, మండల్ తడపాకల గ్రామం గోదావరి ఆపరేషన్ చేపట్టేలా కృషి చేశారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది, పోలీస్ శాఖ అధికారులు, పోలీసులు సైతం కృషి చేయడం జరిగింది. ఏర్గట్ల మండల కేంద్రంలో తిమ్మాపూర్ రోడ్ కెనాల్ వద్ద, ముత్యం రెడ్డి పొలాన్ని అలాగే వర్ష కొండరోడ్డు తీగల వాగు బ్రిడ్జిని, దోంచంద పుష్కర ఘాటిని వద్దా బ్రిడ్జిని, తెలంగాణ రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి పరిస్థితిని సమీక్షించడం జరిగింది. ఈ పనులను తొందరగా అయ్యేటట్లు అధికారులను ఆదేశించారు. అలాగే గంగ పరిసరాల ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఆయన వెంట ఏర్గట్ల కాంగ్రెస్ మండలం అధ్యక్షుడు సోమదేవరెడ్డి,శివనోళ్ల శివ కుమార్, ఆదే%శీ%గంగా ప్రసాద్, కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మంగళవారం కళాశాలలకు సెలవు

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని పలు ప్రాంతాలు రోడ్లు తెగిపోవడం, బస్సులు నడిచే పరిస్థితి లేకపోవడం వల్ల మంగళవారం కూడా ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్ పాఠశాలలకు, కళాశాలలకు జిల్లా కలెక్టర్ సెలవు ప్రకటించారని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవికుమార్ ఒక ప్రకటమలో తెలిపారు. కావున ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు, విద్యార్థులు మంగళవారం కూడా సెలవుగా గమనించాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి తెలియజేశారు.

# అధికారులకు అభినందనలు తెలిపిన సీఎం

**అక్షర విజేత, మోర్తాడ్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ



వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని జిల్లాల్లో, అన్ని మున్సిపాలిటీ పరిధిలో, అన్ని గ్రామాల్లో అన్ని శాఖల అధికారులు అప్రమత్తమై, తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా సక్రమంగా విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు ముఖ్యమంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినట్లు బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు. విద్యుత్ అధికారులు, పోలీస్ అధికారులు, ఇరిగేషన్, రెవెన్యూ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ఎంతో రిస్కు తీసుకుని వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడడం, విద్యుత్తులో అంతరాయం ఏర్పడితే చెట్లను తొలగించి విద్యుత్ సరఫరా చేయడం, వరద నీరు ప్రవహించే ప్రాంతాలలో, రోడ్ల గుండా, వాగుల గుండా, రోడ్ల మధ్యలో నిర్మించిన వంతెనల వద్ద చెత్తాచెదారాన్ని, అందులో చిక్కుకున్న చెట్లను, తొలగించి వర్షపు నీరు సక్రమంగా వెళ్లేలా కృషిచేసిన ప్రతి అధికారికి సీఎం తో పాటు బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు అన్ని శాఖల అధికారులకు అభినందనలు తెలియజేశారు.

# చొప్పదండి వోప కార్యవర్గ సమావేశం



**అక్షరవిజేత,చొప్పదండి:**చొప్పదండి పట్టణ కేంద్రంలోని వీణదరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అత్యవసర వోప కార్యవర్గ సమావేశంను నిర్వహించారు. ఈ ఈ సమావేశంలో చొప్పదండి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తిప్పర్తి శ్రీనివాస్ కు అనారోగ్య కారణాల వల్ల వారి అభ్యర్థన మేరకు చిలుకునూరి మహేష్ ను తాత్కాలిక ప్రధాన కార్యదర్శి గా, తిప్పర్తి శ్రీనివాస్ ను ఉపాధ్యక్షులు గా నియమించటం జరిగింది. అదేవిధంగా విశ్వబ్రాహ్మణ విద్యార్థులు పదవ తరగతి, ఇంటర్ చదువుకుంటున్న వాళ్లకు ప్రతిభ పురస్కారాలు ఇచ్చే నిర్ణయం పై సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. అధ్యక్షులు లక్ష్మణ చారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓపా చొప్పదండి నియోజక వర్గ సభ్యులందరూ పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలి

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.పెద్దన్న సోమవారం ఒక ప్రకనలో తెలిపారు. ఆంగ్లము, తెలుగు, కంప్యూటర్ సైన్స్, కెమిస్ట్రీ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈనెల 5 లోపు సాయంత్రం నాలుగు గంటల లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వచ్చిన దరఖాస్తుల అభ్యర్థులకు 6వ తేదీ శుక్రవారం నాడు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలిపారు.

## రాకపోకల నియంత్రణకు అధికారులు కృషి



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలోని ముచ్కూర్ గ్రామంలో నుండి నర్సింగ్ పల్లె గ్రామానికి వెళ్లే మధ్యలో గల రహదారి ముజ్గుర్ వాగుపై నుండి వర్షపు నీరు అధికంగా ప్రవహించడంతో రెండు గ్రామాల మధ్య రహదారి ప్రమాదకంగా మారింది. దీంతో భీంగల్ మండల తాసిల్దార్ షబ్బీర్, ఎస్సై మహేష్ కుమార్ స్పందించి హుటాహుటిన ఆయా గ్రామాలకు వెళ్లి పరిశీలించి, ట్రాక్టర్లను అడ్డంగా రహదారి కిరివైపులా ఏర్పాటు చేసి రాకపోకలను నిలిపివేశారు. అనంతరం జెసిబిని రప్పించి రోడ్డు మధ్యలో గల వాగు కింద చిక్కు కున్న, చెత్తాచెదారాన్ని, చెట్లను, ముళ్లపొదలను, రాళ్లు రప్పలను తొలగింపజేసి రాకపోకలు సాగేలా కృషి చేశారు.

## పంటల పరిశీలన



**అక్షర విజేత, ఏర్గట్ల :** ఏర్గట్ల మండలంలోని పలు గ్రామాలలో వర్షప్రభావిత గ్రామాలలో సోమవారం తెలంగాణ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి పర్యటించారు. దొంచంద గ్రామంలో గోదావరి వరద ఉధృతి ఎక్కువ ఉండడంవల్ల అ ప్రాంతాన్ని సందర్శించి గోదావరి పెద్దవాగు పరివాహక ప్రాంతాల గ్రామాలు అప్రమతంగా ఉండాలని చెప్పారు. ఎర్గట్ల కాకతీయ కెనాల్ క్రింద వర్షపు నీటి వల్ల మునిగి పోయిన పంటలను పరిశీలించి సంబదిత అధికారులను అప్రమత్తంచేసి తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. అదేవిధంగా గుమ్మిర్యాల–కొండాపూర్ రోడ్ బ్రిడ్జ్ పూర్తిగా ధ్వంసం కావడం వల్ల రాకపోకలకు ఇబ్బందిగా మారడంవల్ల దాన్ని త్వరితగతినా పూర్తి చేయిస్తా నని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సోమదేవరెడ్డి, బాల్కొండ బ్లాక్ అధ్యక్షులు ఆడేం గంగప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు శివకుమార్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు రెండ్ల రాజారెడ్డి, కోరిపల్లి లింగారెడ్డి, పన్నాల నర్సారెడ్డి, రొక్కెడ సంజీవ్, బద్దం లింగారెడ్డి, సంజీవ్, బొర్రన్న, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థలకు మంగళవారం సైతం సెలవు

–కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో జిల్లాలోని అన్ని



ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు వరుసగా ఈ నెల 3వ తేదీన సెలవును ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు సెలవు పాటించాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా విద్యార్థులకు ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశ్యంతో విద్యా సంస్థలకు మంగళవారం సైతం సెలవు ప్రకటించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

### పోలాల అమావాస్య సందర్భంగా
# పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో సోమవారం పోలాల అమావాస్య సందర్భంగా పోచమ్మ ఆలయంలో పెద్ద ఎత్తున మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ సీనియర్ నాయకుడు శ్రీహరి మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే అని పోచమ్మ అమ్మవారి ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని అకాల వర్షాలు కురవడం నిలవాలని,సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలతో అందరూ బాగుండాలని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు అత్తెల్లి లక్ష్మయ్య, గోలి సంతోష్, అంతునూరు శివకుమార్, కొమురవెల్లి రమేష్, జగ్గయ్యగారి శేఖర్, సిద్ధి నవీన్, తేరాల రాజు,



కల్లూరు సత్యనారాయణ, అంబలి శ్రీనివాస్, సిరిపురం సత్యనారాయణ, అల్లాడి శ్రీనివాస్,నరేష్, కొండపాక శ్రీనివాస్, రేపాల గోవిందు ,టీచర్ నరేందర్,శ్రీహరి, పెద్ద ఎత్తున ఆర్యవైశ్య మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పవర్ స్టార్ పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు

**అక్షర విజేత గజ్వేల్ :** జనసేన పార్టీ సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అరిగే పవన్,ముంద్రాతి వంశీ ఆధ్వర్యంలో సోమవారం గజ్వేల్ నియోజక వర్గంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొడకండ్ల గ్రామంలోని స్థానిక హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో 1వ తరగతి నుండి 5 తరగతి విద్యార్థులకి పుస్తకాలు, పెన్నులు పంపిణి చేశారు.అనంతరం ప్రజ్ఞాపూర్ లోని ఆశాజ్యోతి కేంద్రంలో చిన్నారులకు పండ్లు, బిస్కెట్లు చాక్లెట్లు మరియు చెప్పులు, అందజేసి చిన్నారుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ప్రభుత్వ ఆసుపత్రి లో రక్తదాన శిభిరం నిర్వహించడం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అరిగే పవణ్,ముంద్రాతి వంశీ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ కు ఈ జన్మదిన%శీ% ప్రత్యేకమైనది ఏందుకంటె ఇటీవల ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఎన్నికలలో నీతి నిజాయితీ గా ఒక్క పైసా పంచకుండా జనసేన పోటీ చేసిన 21 శాసనసభ స్థానాలు ,2 పార్లమెంట్ స్థానాల్లో గెలిచి దేశ చరిత్రలో ఏ పార్టీ కి దక్కని విజయం జనసేన పార్టీ కి పవన్ కళ్యాణ్ కు మాత్రమే దక్కిందని



అన్నారు. తెలంగాణా లో రానున్న రోజులలో జనసేన పార్టీని గ్రామ గ్రామాన గడప గడపకి పార్టీ సిద్ధాంతాలు తీసుకెళ్లి నీతి నిజయితీ తో కూడిన రాజకీయాలు చేసి తెలంగాణా లో జిహెచ్ఎంసి మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసి విజయం సాధించే దిశగా కృషి చేస్తామని, పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో అణగారిన వర్గాల కోసం ఎల్లప్పుడు అండగా ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో మనోజ్ కుమార్, భాను కుమార్, కమలాకర్.యాదయ్య, కార్తీక్, అనిల్, దశరథ్, కొడకండ్ల గ్రామ నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో
# యువతకే ఎక్కువ ప్రాధాన్యత కల్పిస్తాం

రాణా ప్రతాప్ రెడ్డి

**అక్షర విజేత దుగ్గొండి** భారతీయ జనతా పార్టీ దుగ్గొండి మండల ఉపాధ్యక్షులు కాత్తరబాజి చిరంజీవి గారి ఆధ్వర్యంలో స్వామిరావుపల్లి గ్రామం మరియు జాఫర్ పల్లి గ్రామలకి చెందిన వివిధ పార్టీ నాయకులు కె . ప్రణయ్, అంబరగొండా రాజు, జమలాపురం నరేష్ మరియు జాఫర్ పల్లి గ్రామం నుండి తప్పెర్ల రాంచరణ్, అజయ్, శ్రావణ్, మంచర్ల రాకేష్, దాసరి రాంప్రసాద్, తప్పేర్ల వరప్రసాద్, మార్ల నాగరాజు, దాసరి స్నేహిత్, తప్పెట్ల శరత్ మరియు తదితరులకు భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో వార్డు మెంబర్స్, సర్పంచ్ అభ్యర్థులుగా యువతకే ఎక్కువ ప్రాధాన్యత కల్పించి, మెజార్టీ గ్రామాలను కైవసం చేసుకుంటామని తెలియజేసారు.



# రేపటి నుండి బిజెపి సభ్యత్వ నమోదుకార్యక్రమం.

**రామసముద్రం.సెప్టెంబర్ 2 అక్షర విజేత.**

రామసముద్రం మండల కేంద్రంలోని బిజెపి నాయకులు సోమవారం మధ్యాహ్నం బజార్ వీధిలోని బిజెపి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రేపటి నుండి జరగబోయే బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం కోసం మండల కమిటీ,శక్తి కేంద్ర ప్రముఖులు హాజరై 37 బూతుల నుండి ప్రతి బూతులో సుమారుగా 200 సభ్యత్వాలు జరిగే విధంగా తీర్మానించడం జరిగింది. సభ్యత్వం కోసం 8800002024 కు మిస్డ్ కాల్ ఇచ్చి సభ్యత్వం పొందవచ్చును.గడిచిన 10 సంవత్సరాల్లో బిజెపి పార్టీ మోడీ ప్రభుత్వం అవలంబించిన విధానాలు,పద్ధతులు,సంస్కరణల వల్ల భారత్ చాలా వేగంగా అభివృద్ధి చెందుతున్నది. ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాజధాని నిర్మాణం కోసం 15 వేల కోట్లు,పోలవరం నిర్మాణం కోసం 12,500 కోట్లు,పారిశ్రామిక కారిడార్ లు,కొత్త విమానాశ్రయాలు రైల్వే లైన్లు ఇవ్వడం జరిగిందని తెలియ జేయడాని సంతోషమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఇంజం ఆనంద, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, జనరల్ సెక్రటరీ శేఖర్,జిల్లా బిజెపి యువ మోర్చా వీర కుమార్,దళిత మోర్చా కృష్ణ, వెంకటేష్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## వ్యభిచార గృహంపై దాడి

అక్షర విజేత, నిజామాబాద్ క్రైం : నగరంలోని ఎల్లమగుట్ట నర్సయ్య హెూటల్ పక్కన గత మూడు రోజుల నుండి వ్యభిచార గృహం నడిపిస్తున్నారాన్న విశ్వసనీయ సమాచారం మేరకు నాల్గవ టౌన్ పోలీసులు సోమవారం సాయంత్రం దాడి చేసి ముగ్గురూ మహిళలు, ఇద్దరు విటులను పట్టుకున్నట్లు సమాచారం.

## ప్రజావాణికి 28 ఫిర్యాదులు



**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 28 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, డీడబ్ల్యుఓ రసూల్ బీ, నిజామాబాద్ ఏ.సీ.పీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక
మణికొండ మున్సిపల్ కమీషనర్ ప్రదీప్ కూమర్
రాజేంద్రనగర్ ఆర్ డి ఓ వెంకట్ రెడ్డి గండిపేట ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి



**అక్షర విజేత రాజేంద్రనగర్**భారీ వర్షాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్, మణికొండ మున్సిపల్ కమీషనర్ ప్రదీప్ కూమర్ రాజేంద్రనగర్ ఆర్ డి ఓ వెంకట్ రెడ్డి,గండిపేట ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి పలు సూచనలు చేశారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపల్ పరిధిలో గల నెక్నంపూర్ లేక్ ని జిల్లా కలెక్టర్ శశాంక సందర్శించడం జరిగింది. భారీ వర్షాల దృష్ట తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అధికారులకు పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రదీప్ కూమర్,రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి ,గండిపేట ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, డి ఈ దివ్య జ్యోతి ఈఏ ఏఈ ఈ సంజయ్, ఇతర శాఖల అధికారులు, కౌన్సిలర్స్ పద్మారావు,ఆలస్యం నవీన్, శ్రీకాంత్ రామచంద్ర స్వామి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## కళాశాలలకు సెలవు

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని పలు ప్రాంతాలు రోడ్లు తెగిపోవడం, బస్సులు నడిచే పరిస్థితి లేకపోవడం వల్ల మంగళవారం కూడా ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్ పాఠశాలలకు, కళాశాలలకు జిల్లా కలెక్టర్ సెలవు ప్రకటించారని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవికుమార్ ఒక ప్రకటమలో తెలిపారు. మంగళవారం కూడా సెలవుగా గమనించాలని ఇంటర్ విద్యాధికారి తెలియజేశారు.

## కేజీబీవీ విద్యాలయాని సందర్శించినటీఎస్ బిఓ తెలంగాణ స్టూడెంట్స్ భరోసా ఆర్గనైజేషన్ అధ్యక్షుడు శ్రీను

**అక్షర విజేత మహేశ్వరం** టీఎస్ బి ఓ తెలంగాణ స్టూడెంట్ భరోసా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పాలమాకులలోని కేజీబీవీ . విద్యాలయాన్ని సందర్శించరు,అక్కడ ఉన్నటువంటి విద్యార్థులతో మాట్లాడి ఉన్నటువంటి సమస్యలను, పరిస్థితులను అడిగి తెలుసుకోవడం జరిగింది అక్కడున్నటువంటి పరిస్థితులను పర్యవేక్షించి,మళ్లీ ఎటువంటి సమస్య వచ్చినా ప్రభుత్వానికి మరియు మీపై అధికారులకు ఈ విషయాలను తీసుకెళ్తామని విద్యార్థులకు భరోసా ఇచ్చారు ఇప్పుడు అన్ని సమస్యలు మెల్లమెల్లగా పోయావని కొత్త టీచర్స్ వచ్చారని విద్యార్థులు చెప్పడం జరిగింది అదేవిధంగా ఎస్ఓ డి సుజాత, మేడం తో పిల్లలను ప్రతిక్షణం పర్యవేక్షణ చేయాలి అని చెప్పరు, ఈ



కార్యక్రమంలో,టీ ఎస్ బి ఓ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు చౌలపల్లి శ్రీను, రాష్ట్ర ఉపాధ్యక్షులు, పి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు

## సిద్దేశ్వర ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి

**అక్షర విజేత రాజేంద్రనగర్** రాజేంద్ర నగర్ నియోజకవర్గ శంషాబాద్ మండలంలో సిద్దులు గుట్ట వెండి కొండ సిద్దేశ్వర ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా" లో చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారితో కలిసి రాజేంద్ర నగర్ నియోజక వర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ జాతర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. స్వామి వారి చల్లని ఆశీస్సులు దీవెనలతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వాడి పంటలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరేందర్ పంతులు పరమేశ్వరి, ప్రేమ్ రాజ్, దేవేందర్, ప్రదీప్ రెడ్డి, జగ్జీవన్ రెడ్డి, బతుకు శ్రీనివాస్, వంశీ, వీరేందర్ రెడ్డి, రాజిరెడ్డి, రాహుల్, శ్రీకాంత్ ,పరమేష్ గౌడ్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## ఎస్సారెస్పీని సందర్శించిన కలెక్టర్, సీపీ

-దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశం

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : తెలంగాణలోని భారీ ప్రాజెక్టులలో ఒకటైన నిజామాబాద్ జిల్లా పోచం పాడ్ లో గల శ్రీరాంసాగర్ రిజర్వాయర్ ను సోమవారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సందర్శించారు. ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాలకు పెద్ద ఎత్తున ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్న వరద ప్రవాహాన్ని పరిశీలించారు. రిజర్వాయర్లో నీటిమట్టాన్ని పరిశీలించి ప్రాజెక్టు కు చెందిన అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్సారెస్పీ పూర్తి స్థాయి నీటి మట్టం 1091.00 అడుగులు, 80.00 టీఎంసిలకు గాను, ప్రస్తుతం 1088.8 అడుగులు, 72.6 టీఎంసిల వద్ద నీరు నిలువ ఉందని అధికారులు తెలిపారు. పరీవాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండడంతో ఎగువ ప్రాంతాల నుండి ప్రస్తుతం 2 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోందన్నారు. దీంతో 40 ఫ్లడ్ గేట్ల ద్వారా దిగువ గోదావరిలోకి లక్షా 63వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నామని కలెక్టర్ కు వివరించారు. పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, ఆయా శాఖల అధికారులను అప్రమత్తం చేసి క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పరిస్థితి సమీక్షిస్తున్నామని తెలిపారు దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, ప్రస్తుత లెవెల్ వద్ద నీటి నిల్వలను మెయింటైన్ చేస్తూ, ఎగువ నుండి వస్తున్న ఇన్ ఫ్లో కు అనుగుణంగా వరద జలాలను దిగువకు విడుదల చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ ఏరియాలతో పాటు దిగువన గల లోతట్టు గ్రామాల పరిస్థితి గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఎస్సారెస్పీ దిగువ ప్రాంతాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, చేపల వేట, ఈత సరదా కోసం ఎవరు కూడా గోదావరి పరీవాహక ప్రాంతం వైపు వెళ్లకూడదని కలెక్టర్ అన్నారు. ముఖ్యంగా కొడిచెర్ల, చాకిరియాల్, సావెల్, తడపాకల్, దొంచందా, గుమ్మిర్యాల్ గ్రామాల వద్ద ఎవరు కూడా గోదావరి వైపు వెళ్లకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బంది



అందరూ అంకితభావంతో పనిచేయాలని, ప్రాణ నష్టం వంటి అవాంఛనీయ ఘటనలు సంభవించకుండా అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అప్రమత్తతతో కూడిన చర్యలు చేపడుతున్నామని, పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ వెల్లడించారు. లో లెవల్ వంతెనలు, కాజ్ వేల మీదుగా, రోడ్ల పై నుండి వరద జలాలు ప్రవిహిస్తున్న మార్గాలలో వాహనాల రాకపోకలను దారి మళ్ళించామన్నారు. ప్రతి చోట అధికారులు, సిబ్బందిని అందుబాటులో ఉంచి, క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని అన్నారు. అక్కడక్కడా పురాతనమైన 32 గృహాలు పాక్షికంగా దెబ్బతిన్నాయని, జిల్లాలో ఇంతవరకు ఎక్కడ కూడా పంటనష్టం వంటివి జరగలేదని వెల్లడించారు. ముందస్తుగానే మూడు చోట్ల లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉంటూ అధికార యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట బోధన్ ఆర్డీఓ రాజాగౌడ్, ఎస్సారెస్పీ ఎస్.ఈ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**రామసముద్రం.సెప్టెంబర్ 2 అక్షర విజేత.**రామసముద్రం మండలం గాజుల నగరంకి చెందిన నారాయణరెడ్డి కుమారుడు ఉమా శంకర్ రెడ్డి (34) తనకు భార్య ఇద్దరూ పిల్లలు ఉన్న ఉన్నారు.త్రాగుటకు బానిసై ఇంటిని పట్టించుకోకుండా తిరుగుతూ భార్యతో తరచూ గొడవపడి జీవితంపై విరక్తి చెంది నెన్న నెల 20వ తేదీ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.వెంటనే కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రిలో చేర్పించారు. ఉమా శంకర్ రెడ్డి



చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందాడు. భార్య పిల్లలు కన్నీరు మున్నీరు అవుతున్నారు. రామసముద్రం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక

## ఘనంగా జనసేన అధినేత

# పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



రామసముద్రం, సెప్టెంబర్ 2, ( అక్షర విజేత ) జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని రామసముద్రం మండల కేంద్రం మరియు చెంబకూరులో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నాయకులూ కార్యకర్తలు చెక్పోస్ట్ కూడలిలో భారీ కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. బస్టాండులో కేక్ కట్ చేసి పంచుకున్నారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో పండ్లు కూరగాయలు పంచారు. అలాగే ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జనసేన రాష్ట్ర నాయకులు రాందాస్ చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కకళ్యాణ్ ఆంధ్రరాష్ట్ర రాజకీయాలలో మార్పుతీసుకు రావడంలో ముఖ్యపాత్ర వహించారని, ఆంధ్రరాష్ట్ర ప్రజల అభివృద్ధికి అహర్నిశలూ కష్టపడుతూ అరాచక ప్రభుత్వాన్ని సాగనంపడంలో కృషిచేసిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారని ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అభిమానులకు, యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో సికందర్, ఫోటో స్టూడియో శ్రీనివాసులు, గందోడి అంజప్ప, రమేష్, కోల హరినాథం, మేస్త్రి రామచంద్రప్ప, శివకుమార్, జనార్ధనప్ప, బాబు, చంద్ర, యశ్వంత్, సన, విశ్వనాథ్, గౌతం, రాము, బలిజ సంఘ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివి



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివని జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్ప గంగారెడ్డి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్ లో దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివని, రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి రైతులందరికీ వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇచ్చారని, రుణమాఫీ చేశారని, అదేవిధంగా విద్యార్థుల కోసం ఫీజు రీయింబర్స్ మెంట్ చేశారని ఆయన గుర్తుచేసారు. అదేవిధంగా బడుగు బలహీనర్గాలకు ఎన్నో సేవలు చేశారని, అందులో బాగంగా పెదలకు ఆరోగ్య శ్రీ పథకం అందించారని అన్నారు. ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఎస్ఆర్ మార్గంలో రైతులకు రుణమాఫీ చేశారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నటికీ రాజశేఖర్ రెడ్డి మరువలేమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐడీసీఎమ్స్ చైర్మన్ తర చంద్ నాయక్, జిల్లా ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు వేణు రాజ్, రాష్ట్ర ఎన్.ఎస్.యు.ఐ ఉపాధ్యక్షులు విపూల్ గౌడ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రీతం, సుభాష్ జాదవ్, సాయిలు, లవంగ ప్రమోద్, స్వామి గౌడ్, సాయి కుమార్, కేశ రాజు, సృజన్, తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్, మున్సిపల్ కార్మికులకు

# ఈఎస్ఐ, ఈపీఎఫ్, సౌకర్యం కల్పించండి

ఔట్సోర్సింగ్ కార్మికులకు ఇస్తున్న వేతనాలు చెల్లించండి

పని సమయాన్ని తగ్గించండి

జిహెచ్ఎంసి కమిషనర్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేసి ఎంప్లాయిస్ యూనియన్



అక్షర విజేత రాజేంద్రనగర్

కరోనా కోవిడ్ కార్మికులకు ఈఎస్ఐ, ఈపిఎఫ్ సౌకర్యం కల్పించాలని, అలాగే వారికి కేవలం 10,వేల రూపాయల జీతం ఇస్తూ వారిని జిహెచ్ఎంసి ఎంటోమొలోజీ విభాగంలో కొనసాగిస్తున్నారు, కాబట్టి వారికి ఔట్సోర్సింగ్ కార్మికులకు ఎలాగైతే జీతాలు చెల్లిస్తున్నారో వీరికి కూడా అలాగే వేతనాలు చెల్లిస్తూ వారికి ఈఎస్ఐ, ఈపిఎఫ్, సౌకర్యం కల్పించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ను కోరిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎంప్లాయ్ యూనియన్ సభ్యులు. ఈమేరకు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్ కు అందజేశారు. అలాగే ఎంటోమొలోజీ కార్మికుల పని సమయానికి సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని కోరారు. అందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించి అన్ని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందనన్నారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కార్యనిర్వాహణ అధ్యక్షులు నాగరాజ్, ఔట్సోర్సింగ్ ప్రధాన కార్యదర్శి భూషణం, మల్లేష్, యూనియన్ నాయకులు నరసింహ, దయాకర్, భాస్కర్, సురేష్, తదితరులు వినతి పత్రాన్ని అందజేసిన వారిలో ఉన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం ఏర్పాటు



అక్షర విజేత /ఎల్బీ.నగర్ వాసవి క్లబ్ వనస్థలిపురం రీజనల్ చైర్మన్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆర్ఆర్ డిస్టిక్ వారి సౌజన్యంతో సీనియర్ సిటిజన్ ఫోరం వనస్థలిపురం నందు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ యొక్క రక్తదానం శిబిరంలో 25 మంది రక్తదాతలు స్వచ్ఛందంగా రక్త దానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జనరల్ సెక్రెటరీ నాగభూషణం హాజరై మాట్లాడుతూ..రక్తదానం వలన బ్లడ్ ప్యూరిఫికేషన్ జరిగి రోగనిరోధక శక్తి పెరుగుతుందని , క్యాన్సర్ ముప్పు తొలుగుతుందని , కొత్త రక్త కణాల ఉత్పత్తి పెరుగుతుంది. గుండె జబ్బులు నివారిస్తుంది. కాలేయం పనితీరు మెరుగుపడుతుందిని తెలిపారు. మానసిక ఆరోగ్యానికి మేలు చేస్తుందని తెలియజేశారు. ప్రతి ఆరోగ్యవంతమైన వ్యక్తి, మూడు నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వలన ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గెస్ట్ వాసవి క్లబ్ గవర్నర్ సూరిశెట్టి నరసింహ గుప్తా, జాయింట్ ట్రెజరర్ ఇంటర్నేషనల్ మరియాల చంద్రమౌళి గుప్తా వాసవి క్లబ్ సభ్యులు, రీజనల్ చైర్మన్ జి.నరసింహులు, రీజనల్ సెక్రెటరీ, ఆర్ శ్యాంసుందర్రావు, వైస్ ప్రెసిడెంట్, విట్టా దూరయ్య, జూన్ చైర్ పర్సన్, ఎం.శివ, నాగేశ్వరరావు, లక్ష్మీ ఆనంద్ కుమార్, డిస్టిక్ ఆఫీసర్స్, విట్టా సాయి మోహన్, బాదం జగదీశ్వర్, సెన్సార్ బోర్డు సభ్యులు, పి.కృష్ణాదిశేషులు, పాల్గొన్నారు.

## బిర్యానీలో కోడి ఈక

### -మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నగంలోని బిర్యాని




దర్బార్ ఫ్యామిలీ రెస్టారెంట్ లో బిరాయాని తినేందుకు వచ్చిన కస్టమర్ కు షాక్ తగిలింది. నందిపేట్ కు చెందిన ఓ వ్యక్తి కుటుంబ సభ్యులతో కలసి సోమవారం బిర్యాని తినేందుకు రెస్టారెంట్ కు వచ్చారు. అనంతరం బిర్యాని ఆర్డర్ ఇచ్చాడు. బిర్యాని తింటుండగా కోడి ఈకలు కనిపించడంతో కంగుతిన్నాడు. వెంటనే సదరు కస్టమర్ మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో అధికారుల హెూటల్ లో తనిఖీ చేసి యాజమాన్యానికి 5వేల రుపాయలు జరిమానా విధించారు. కాగా సదరు హెూటల్ కు గతంలోనూ మున్సిపల్ అధికారులు జరిమానా విధించారు.

## కందుకూరులో జన నాయకుడికి ఘన నివాళులు



అక్షర విజేత మహేశ్వరం మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ శ్రీ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి, 15వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కందుకూరు,విలేజ్ అధ్యక్షులు గాదె కుమార్, ఆధ్వర్యంలో నివాళులర్పించరు,కందుకూరు గ్రామ శాఖ అధ్యక్షులు గాదె కుమార్ మాట్లాడుతూ వైయస్సార్, ప్రజల గుండెలో చిరకాలంగ నిలిచిపోయారు రైతులకు రుణమాఫీ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, 108, 104, పథకాలు,ఆరోగ్య శ్రీ , విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ , గానివ్వండి ఇలా ఎన్నో సంక్షేమ పథకాల్లో ప్రజల గుండెల్లో చిరకాలంగా నిలిచిపోయారు ఈ కార్యక్రమంలో...కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ అజీజ్, సెక్రటరీ వరికుప్పల బాబు మాజీ ఉపసర్పంచ్ సుధాకర్ రెడ్డి ,సీనియర్ నాయకులు... ఎగ్గిడి కృష్ణ , జగదీష్, పాండురంగారెడ్డి, రాం రెడ్డి, కోలుకుల కుమార్, విలేజ్ యూత్ ప్రెసిడెంట్ అనిల్, యాదగిరి, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

## చెరుకు ముత్యంరెడ్డి రామభక్తి అమోఘం

అక్షర విజేత గజ్వేల్:మాజీ మంత్రి వర్యులు చెరుకు ముత్యంరెడ్డి వర్ధంతి సందర్భంగా గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఘన నివాళులు అర్పించింది. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ తన వంతుగా రామ నామాలు లిఖించి అందించిన మహా వ్యక్తి అని కొనియాడారు.



అక్షర విజేత

## ఎవరు భయపడొద్దు... అండగా ఉంటాం

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**అక్షర విజేత :** తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధిః



పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా చెరువులు, కుంటలు, వాగులు, అలుగు పోస్తున్నందున కొన్నిచోట్ల రోడ్లు తెగిపోవడం, బ్రిడ్జి కూలిపోవడం, పంట పొలాలు వరద నీరుతో కొట్టుకుపోవడం వలన సోమవారం ఉదయం పాలకుర్తి నియోజకవర్గం లోని పలుచోట్ల పర్యటిస్తున్న క్రమంలో తొర్రూరు మండల నాంచారి మడూరు గ్రామంలో వంగల మల్లారెడ్డి అనే రైతుది 30 ఎకరాల్లో పెట్టిన బొప్పాయి తోట పూర్తిగా నేలమట్టం అయ్యింది అని తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పంట నష్టాన్ని పరిశీలించి సంబంధించిన అధికారులతో మాట్లాడారు. పలుచోట్ల ఇతర రైతులతో కూడా మాట్లాడి ఎవరు భయపడాల్సిన పనిలేదు మీ వెన్నంటే ప్రభుత్వం అండగా ఉందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎడ్ల పొలాల అమావాస్య పండగ



**అక్షర విజేత, నందిపేట్ :** డొంకేశ్వర్ మండలంలోని డొంకేశ్వర్ గ్రామానికి చెందిన వీడీసీ ఆధ్వర్యంలో ఎడ్ల పొలాల అమావాస్య ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ట్రాక్టర్లను ర్యాలీగా తీసుకుని హనుమాన్ మందిరం వద్దకు వెళ్లి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీడిసి సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కందుకూరులో జన నాయకుడికి ఘన నివాళులు

**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ శ్రీ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి, 15వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కందుకూరు,విలేజ్ అధ్యక్షులు గాదె కుమార్, ఆధ్వర్యంలో నివాళులర్పించరు,కందుకూరు గ్రామ శాఖ అధ్యక్షులు గాదె కుమార్ మాట్లాడుతూ వైయస్సార్, ప్రజల గుండెలో చిరకాలంగ నిలిచిపోయారు రైతులకు రుణమాఫీ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, 108, 104, పథకాలు,ఆరోగ్య శ్రీ , విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ , గానివ్వండి ఇలా ఎన్నో సంక్షేమ పథకాల్లో ప్రజల గుండెల్లో చిరకాలంగా నిలిచిపోయారు ఈ కార్యక్రమంలో...కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ అజీజ్, సెక్రటరీ వరికుప్పల బాబు మాజీ ఉపసర్పంచ్ సుధాకర్ రెడ్డి ,సీనియర్ నాయకులు... ఎగ్గిడి కృష్ణ , జగదీష్, పాండురంగారెడ్డి, రాం రెడ్డి, కోలుకుల కుమార్, విలేజ్ యూత్ ప్రెసిడెంట్ అనిల్, యాదగిరి, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరంలో జననేతకు ఘన నివాళులు

మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి,

సేవలు మరువలేనివి

మహేశ్వరం కాంగ్రెస్ నాయకులు కొనియాడారు



**అక్షర విజేత మహేశ్వరం** కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను నేతలు కొనియాడారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి దాశనికత కలిగిన నాయకుడని సంక్షేమం అభివృద్ధి తన పాలనలో పరుగులెత్యాయని వ్యవసాయం దండగన్నవారికి వ్యవసాయాన్ని పండుగ చేస్తూ రైతు రుణమాఫీ,నిరుపేద కుటుంబ రైతు కూలీ బిడ్డలకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వ సహాయముతో ఫీజు రియంబర్స్మెంట్ అనే పథకం ద్వారా ఇంజనీరింగ్ పూర్తి చేసి నిరుపేద విద్యార్థులు అనేకమంది తమ పేదరికం నుంచి లక్షల సంపాదించే ఇంజనీర్లుగా తయారయ్యారు ప్రపంచంలో మనిషి ప్రాణాలు కంటే విలువైంది ఏదీ లేదని అత్యవసర పరిస్థితులలో వైద్య సేవలు అందక మరణించేవారి కోసం మరియు రోగులను ఆసుపత్రికి చేర్చే 108 104 అనే వాహనాలను ప్రవేశపెట్టి వేలాది ప్రాణాలను కాపాడిన ప్రాణదాత. పేదలు మధ్యతరగతి ప్రజలు డబ్బులు లేని కారణం చేత ఆసుపత్రుల పాలై చనిపోవద్దని ఆరోగ్యశ్రీ, పేరుతో ఆపరేషన్లు మరియు ఆసుపత్రి ఫీజులు చెల్లించిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి, రైతులకు ఉచిత కరెంటు,మహిళలకు డ్వాక్రా గ్రూపుల ద్వారా పావులా వడ్డీ రుణాలు ఇలా చెప్పుకుంటూ పోతే వైయస్ శేఖర్ రెడ్డి.కాంగ్రెస్ పార్టీ అండదండలతో సంక్షేమ రాజ్యాన్నే నడిపాడు అలాంటి కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కి తన ప్రాణం ఉన్నంత వరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశాడని కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే మడమ తిప్పదనే నినాదంతో ప్రజలకు పార్టీకి సేవ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో, కాకిశ్వర్ ముదిరాజ్, ఆలయ చైర్మన్ అల్లే కుమార్, బంగారు గళ్ళ లాజర్, స్వర్ణ కంటి సుభాష్,దోమ శ్రీనివాస్ రెడ్డి,నరసింహారెడ్డి,రమేష్,వెంకటేష్,రాజు,చంద్రయ్య,ప్రకాష్, సేవ్య,బిక్షపతి,మహేందర్, తదితరులు పాల్గొన్నారు

# వర్షానికి కూలిన ఇల్లు.. మమ్మల్ని ఆదుకునేది ఎవరు

బాధితురాలు వెంకటలక్ష్మి

**అక్షర విజేత : ఇనుగుర్తి, మహబూబాబాద్ ప్రతినిధి**జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రం ఎస్సీ కాలనీకి చెందిన గబ్బటి వెంకట్ లక్ష్మి ఇంటి గోడలు వర్షాలకు సోమవారం తెల్లవారుజామున కూలిపోయాయి.కుటుంబ సభ్యులు ఇంట్లో ఉండగానే కూలింది. అదృష్టవశాత్తు కూలిన చోటుకు కొంచెం దూరంగా ఉండడంతో తృతిలో ప్రమాదం తప్పిందని వెంకటలక్ష్మి తెలిపింది. కాగా ఉపతాహసిల్దార్ ఆకుల రవి కూలిన ఇంటి వివరాలను పరిశీలించి నమోదు చేసుకున్నారు. సంబంధిత విషయం ఉన్నతాధికారులకు తెలుపనున్నట్లు చెప్పినట్లు బాధితులు తెలిపారు. నిరుపేదాలమైన తమ ఇల్లు కూలిపోవడంతో వంట సామాగ్రి, నిత్యావసర సరుకులు పాడైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉండడానికి ఇల్లు లేకుండా పోయిందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



# చట్టం దినపత్రిక ఎడిటర్ సిరిగాధ ప్రసాద్ కి కలం యోధ అవార్డు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరంలోని ఖలీల్ వాడిలో గల రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో సంగీత్ కల్చరర్స్ అకాడమీ వార్షికోత్సవంలో ఆదివారం సాంస్కృతిక కార్యక్రమాలు, అవార్డుల ప్రధానోత్సవం ఉత్సవాన్ని నిర్వహించారు. అందులో భాగంగా వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారికి అవార్డులను ప్రధానం చేశారు. చట్టం దినపత్రిక ఎడిటర్ సిరిగాథ ప్రసాద్ కి కలం యోధ అవార్డును విశిష్ట అతిథులు ప్రముఖ సినీనటి ఎస్టర్ నోరోన్హా చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సినీ రచయిత కాసర్ల శ్యామ్,ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్ అమెరికా వాణి గడ్డం,నగర మున్సిపల్ కమిషనర్ మకరంద్,టీఎన్జీవోస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గైని గంగారాం,నిజామాబాద్ డిఆర్డిఓ సాయి గౌడ్,టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్,నిజామాబాద్ జి జి హెచ్ సూపరిండెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్,సంగీత్ కల్చరల్ అకాడమీ నిర్వాహకులు,గాయని గాయకులు,ప్రముఖులు పాల్గొన్నారు.



# వైయస్సార్ చిరస్మరణీయుడు - బండారు శ్రీకాంత్రావు

**అక్షర విజేత గజ్వేల్** దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి, మహానేత, స్వర్గీయ డా"వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వ వర్ధంతి వేడుకలు టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో ప్రజ్ఞాపూర్ లోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిరుపేదలకు ఉన్నత విద్యను అందించాలని ఆలోచనతో ప్రభుత్వం నుంచి వచ్చే ఫీజు రీయంబర్స్మెంట్ పథకాన్ని, మరియు ఖరీదైన వైద్యం కోసం ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టిన మహారాజు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని నేడు ఈ పథకాల ద్వారా ఎన్నో లక్షల కుటుంబాలకు అండగా నిలిచిన గొప్ప పథకాలని వారు కొనియాడారు. వైద్యరంగంలో 108 ఉచిత అంబులెన్స్ పథకం, 24 గంటలు ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇల్లు, మొదలైన సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత ఒక్క వైఎస్ రాజశేఖర్ రెడ్డి కె చెందుతుందని కొనియాడారు. అదేవిధంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణ సృష్టికర్త వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, పీసీసీ కార్యదర్శి గోపాల్‌రావు, గజ్వేల్ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, ములుగు మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్త, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కప్పర భాను ప్రకాశరావు, ఎన్ఎస్ యుఐ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ రాచకొండ, తుప్పతి బిక్షపతి కుర్మ, క్యాసారం బాబా సేవాదళ్ పట్టణ అధ్యక్షులు నాయకులు బాలయ్య గారి రాజు గౌడ్, షేర్ల భాస్కర్, పంజాలా రవి గౌడ్, కప్ప శంకర్, రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# అమావాస్య చీకట్లలోనిండు పున్నమి వెలుగులు

**మీర్పేట్ పెద్ద చెరువు సెంట్రల్ లైటింగ్ను ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి**



**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం నియోజకవర్గం మీర్ పెట్ మునిసిపల్ కార్పోరేషన్ 11వ డివిజన్ పరిధిలో గల పెద్ద చెరువు యందు ముఖ్య అతిథిగా విచ్చేసిన మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పట్లోల్ల సబితా ఇంద్రా రెడ్డి, చెరువు చుట్టూ నూతనంగా ఏర్పాటుచేసిన లైటింగ్ ను ప్రారంభించడం జరిగింది. ఈ పర్యటనలో పాల్గొన్న మీర్ పెట్ మునిసిపల్ కార్పోరేషన్ మేయర్ యం.దుర్గా దీపలాల్ చౌహాన్ గారు,డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి,ఫ్లోర్ లీడర్లు అర్కల భూపాల్ రెడ్డి,కీసర గోవర్దన్ రెడ్డి ,స్థానిక కార్పొరేటర్ ధనలక్ష్మి రాజ్ కుమార్ ,కార్పొరేటర్లు,కో–ఆప్షన్ సభ్యులు,నగరపాలక సంస్థ అధికారులు కమీషనర్ ఆర్.జ్ఞానేశ్వర్ ,డి.ఈ.ఈ వెంకన్న ,ఎ.ఈ.ఈ .శ్రీనివాసులు, మేనేజర్ శ్రీ చంద్ర ప్రకాష్ రెడ్డి, ఆర్.ఓ చంద్ర శేఖర్ రెడ్డి,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మీ, పంతంగి మాధవి,మీర్ పెట్ మహిళా అధ్యక్షురాలు సునీత బాల్ రాజ్,నాయకురాళ్ళు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,





# దంచి కొట్టిన వర్షాలు

**-నిండిన చెరువులు, కుంటలు**

**-ఇబ్బందులు ఎదురుకున్న ప్రజులు**

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** బంగళఖతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభవాంతో గత మూడు రోజులుగా జిల్లాలో వర్షాలు దంచి కోడుతున్నాయి. భారీ వర్షలతో జిల్లాలోని చెరువులు, కుంటలు నిండుకున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. కాలనీలలో, గ్రామల్లోకి వర్షం నీరు వచ్చి చేరింది. పంట పోలాలు నీట మునిగాయి. కొన్ని మండలాల్లో రహదారులు ద్వంసం అయ్యాయి. జిల్లాలోని సిరికొండ మండలం తూంపల్లిలో అత్యధికంగా 22 సెంటిమీటర్లకు పైగా వర్షం నమోదు కాగా, సిరికొండలో 16 సెంటిమీటర్లు (172.1 మిమి), మెండోరాలో 122.2 మిమి, ఎర్గట్లలో 115.1 మిమి, నవీపేట్ లో 100.0 మిమి, ముప్కాల్ లో 130.1 మిమి, మోర్తాడ్ లో 108.9 మిమి, మోగ్పుపాల్ లో 103.2 మిమి, ఇందల్ వాయి లో 96.4 మిమి, ఆర్మూర్ లో 90.5 మిమి, వెల్పూర్ లో 94.1 మిమి, ధర్పల్లిలో 85.0 మిమి, మోస్రాలో 81.6 మిమి, కమ్మర్ పల్లిలో 86.3 మిమి, భీంగల్ లో 78.4 మిమి, బాల్కొండలో 99.9 మిమి, బోధన్ లో అత్యల్పంగా 43.3 మిమి వర్షపాతం నమోదైంది. డిచ్ ప్లలిలో 77.4 మిమి, రూద్రూర్ లో 63.4 మిమి, నిజామాబాద్ రూరల్ 63.2 మిమి, నిజామాబాద్ నార్త్ 59.9 మిమి వర్షపాతం నమోదైంది. ఆయా మండలాల్లో చెరువులు పూర్తి స్థాయిలో నిండుకోగా రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పలు మండలాల్లో రోడ్లు ద్వంసం అయినట్లు తెలుస్తోంది. బాల్కొండ



నియోజకవర్గంలోని సావెల్ లో ఉన్న ఒక ఆశ్రమంలో తలదాచుకున్న ముగ్గురుని రెస్క్యూటీమ్ రక్షించినట్లు సమాచారం. ఇక నగరంలో భారీ వర్షలకు లోతట్టు ప్రాంతాల్లు జలమయం అయ్యాయి. నగరంలోని ఖానాపూర్, చంద్రశేఖర్ కాలనీ, వినాయక్ నగర్, మహాలక్ష్మి నగర్, ధర్మపూరి హిల్స్, వెంగల్ రావు కాలనీ, నాగారం, దుబ్బా, గౌతంనగర్ తదితర ప్రాంతలు జలమయం కాగా రోడ్లలన్ని గుంతలమయం అయ్యాయి. శనివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు వర్ష కురుస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కాగా జిల్లాలో ఉన్న శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో నిండుకోగా అధికారులు గెట్లను తేరిచి నీటిని దిగువ ప్రాంతానికి విడుదల చేశారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టును కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతూ, సీపీ కల్మేశ్వర్, ఇర్రిగేషన్ అధికారులు సందర్శించారు.

# పురవీధుల్లో పరమేశ్వరుడి పల్లకి సేవ.

**అలరించిన చిన్నారుల కోలాటం ఆటలు.**

**ఘనంగా దైవ యజ్ఞము.**

**ముగిసిన 35వ శ్రావణమాస వారోత్సవాలు.**

**అక్షరవిజేత, రంగారెడ్డి బ్యూరో:** చౌదరిగూడెం మండల కేంద్రంలోని నీలకంఠ స్వామి దేవాలయంలో శ్రావణ మాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకుని సోమవారం రోజున ఉదయము 06:30 నిమిషములకు చౌదరిగూడ ఆర్య సమాజం వారి చేతుల మీదుగా దైవ యజ్ఞము ఘనంగా నిర్వహించడం





జరిగింది. కొల్లూరు పీఠాధిపతి నందీశ్వర స్వామి చేతుల మీదుగా నీలకంఠ స్వామి వారి అభిషేకము,శ్రావణమాసం ముగింపు వేడుకలు మరియు గ్రామ పురవీధుల్లో శ్రీ పరమేశ్వరుడి పల్లకి సేవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదము అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా చిన్నారులు,మహిళలు కోలాటం ఆటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు,మహిళలు, భక్తులు, పాల్గొన్నారు...

# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

**వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన రాజేంద్రనగర్ కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్ కోరిని దయానంద్**



**అక్షర విజేత రాజేంద్రనగర్** స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని రాజేంద్రనగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ కౌన్సిలర్ కోరిని దయానంద్ (డేవిడ్)అన్నారు. రాజేంద్రనగర్ డివిజన్ బుద్వేల్ చౌరస్తాలో వైఎస్ రాజశేఖర్రెడ్డి వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు నిర్వహించారు. కోరిని దయానంద్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోరిని దయానంద్ మాట్లాడుతూ వైఎస్ఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాల్లో ప్రతి పేద వాడి ఇంటికి ఏదో ఒకటి చేరిందని అన్నారు. బడుగు,బలహీన,పేద వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా నిరంతరం కృషి చేసిన మహానీయుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి..ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారన్నారు. వైఎస్ రాజశేఖర్రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే రైతులకు ప్రయోజనం కలిగేలా ఉచిత విద్యుత్ను అందించారని,విద్యార్థులకు రియంబర్స్మెంట్,108 వాహన సదుపాయం, పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం, రేషన్కార్డుల జారీ,ఆరోగ్యశ్రీ పథకంతో లక్షలాది మందికి ప్రయోజనం కల్పించినట్లు పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల మనిషిని, మరపురాని మహానేత అన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో ఆయన రూపొందించిన పథకాలు దేశానికే దిక్సూచీల మారాయని గుర్తు చేశారు. వైఎస్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపుచ్చారు వైఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికి కొనసాగుతున్నాయని అన్నారు. నిరుపేదల బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని వివరించారు. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం హాయంలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడ్డాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాయకులు దేవేందర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై దాడులు చేస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదు :

**సమత సైనిక్ దళ్ అధ్యక్షుడు జయరాజ్.**

**ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దళితున్ని పరామర్శించిన దళిత నాయకులు**



**రామసముద్రం. సెప్టెంబర్ అక్షర విజేత.** రామసముద్రం మండలం సమత సైనిక్ దళ్ అధ్యక్షుడు జయరాజు మాట్లాడుతూ ఆర్ నడింపల్లి గ్రామంలో దళిత వర్గానికి చెందిన ఎన్ రెడ్డప్ప వినాయక విగ్రహం ఏర్పాటు కొరకు స్థలాన్ని ఏర్పాటు చేయగా అదే గ్రామానికి చెందిన ఎర్రప్ప కుమారుడు బాలాజీ ఎన్ రెడ్డప్పతో మాకన్నా పెద్ద విగ్రహం ఏర్పాటు చేస్తారా కులం పేరుతో అసభ్యంగా దూషించారు అని గొడవపడగా గ్రామస్తులు సర్ది చెప్పి పంపినారు. అయినా బాలాజీ రెడ్డప్ప ఇంటిపై దాడి చేసి ఇటుక రాళ్లతో తలుపులు పగలగొట్టి దాడి చేసి రెడ్డప్పను ఇటుక రాయితో తలపై బలంగా కొట్టి రక్త గాయాలు చేసినాడు మదనపల్లి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రెడ్డెప్పను రామసముద్రం మండల సమతా సైనిక్ దళ్ మండల ప్రెసిడెంట్ ఎం జయరాజ్ వైస్ ప్రెసిడెంట్ బాలాజీ జనరల్ సెక్రెటరీ పి రామంజులు ట్రెజరర్ శివశంకర వెళ్లి పరామర్శించి మండలంలో ఏ దళితునికి అన్యాయం జరిగిన దాడులు జరిగిన వారిపై కేసులు చట్టపరంగా చర్యలు తీసుకునే వరకు పోరాటం చేస్తాం అని తెలిపినారు.

అక్షర విజేత

# గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి.

ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి.



**అక్షర విజేత, నల్లగొండ బ్యూరో.** జిల్లాలో త్వరలో నిర్వహించనున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు.



సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గణేష్ ఉత్సవాలపై ఏర్పాటు చేసిన "శాంతి కమిటీ" సమావేశానికి ఆయన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవ కమిటీ, పీస్ కమిటీ సభ్యులు ,అన్ని శాఖల సమన్వయంతో గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని చెప్పారు. ముఖ్యంగా విద్యుత్ శాఖ అధికారులు ప్రతి మండపానికి వెళ్లి తనిఖీ చేసి విద్యుత్ కనెక్షన్ అనుమతులు ఇవ్వాలని చెప్పారు. వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే చోట గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. ఉత్సవాల సందర్భంగా ఎక్కడ ప్రాణ నష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఆర్ అండ్ బి అధికారులు నిమజ్జనం చేసే చోట క్రేన్ లు,బ్యారికేడ్ లు ఏర్పాటు చేయాలని, ఇందుకు మున్సిపల్ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శిల సమన్వయంతో ఏర్పట్లు చేయాలన్నారు. ఆయా శాఖల అధికారులు వారికి సంబంధించిన విధులను నిర్వర్తించాలని, ప్రత్యేకించి రోడ్లు ,విద్యుత్ ,తాగునీరు, శానిటేషన్ వంటి విషయంలో పూర్తి జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. అందరూ మట్టి వినాయకులనే వాడేలా అవగాహన కల్పించాలని, ప్లాస్టిక్ వాడ వద్దని, చవితి నుండి నిమజ్జనం వరకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రభుత్వ అధికారులతో పాటు, వివిధ సంస్థలు కలిసి పనిచేయాలని పునరుద్ఘాటించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల సందర్భంగా పోలీసు శాఖ తరపున ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ఏవైనా సంఘటనలు జరిగినట్లయితే 100 నంబర్ కు డయల్ చేయాలని ,ప్రతి మండపానికి ఒక కానిస్టేబుల్ ను తమ తరపున ఏర్పాటు చేస్తామని, అదేవిధంగా గణేష్ విగ్రహాలను ప్రతిష్టాపించే చోట నిర్వాహకులు ప్రతి మండపం వద్ద ఇద్దరిని ఏర్పాటు చేయాలని, వారి నంబర్లను ముందే పోలీస్ శాఖకు తెలియజేయాలని అన్నారు. ఉత్సవాల సందర్భంగా గంజాయి, మత్తు పదార్థాలు, చీఫ్ లిక్కర్ వంటివి తాగి ఎక్కడైనా గొడవ చేస్తే వెంటనే సమాచారం అందించాలన్నారు. వాట్సాప్ లో, సోషల్ మీడియాలో వచ్చే అనవసరమైన వదంతులను నమ్మవద్దని, అలాంటివి వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గణేష్ విగ్రహాల ఊరేగింపు వివరాల రూట్ ను ముందే తెలియజేస్తే అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. పీస్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ హాఫీజ్ ఖాన్ మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా ఏలాంటి ఇబ్బందులు లేకుండా గణేష్ ఉత్సవాలను నిర్వహిస్తామని తెలిపారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా విగ్రహాల ఊరేగింపు సమయంలో విద్యుత్ వైర్లు తగలకుండా సరి చేయాలని, రహదారులపై గుంతలను పూడ్చాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి పూర్ణ చంద్ర, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డి ఎఫ్ ఓ రాజశేఖర్, పీస్ కమిటీ సభ్యులు అహ్మద్ ఖలీల్, బీరెల్లిలక్ష్మీనారాయణ, గుడిపల్లి లక్ష్మి, నెల్లికంటి సత్యం, మాదగోని శ్రీనివాస్ గౌడ్, పాల్గొన్నారు.

# వరద బాధితులకు సీఎం రేవంత్ భరోసా.

సూర్యాపేట జిల్లా పర్యటనలో సీఎం రేవంత్ సాయం ప్రకటన



**అక్షర విజేత, నల్లగొండ బ్యూరో.** తెలంగాణలో మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. కుండపోతగా పడుతున్న వానలతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సహాయక చర్యలను ముమ్మరం చేసింది. సహాయక చర్యల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సూర్యాపేట జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... సూర్యాపేట జిల్లాలో అత్యధికంగా 30 సెం మీ వర్షం కురిసిందని, జిల్లాలో ఇద్దరు దుర్మరణం చెందగా 21 చెరువులు కట్టలు తెగాయని, సాగర్ ఎడమ కాలువకు గండి పడటంతో 15 గ్రామాలకు వరద పోటెత్తిందని, 450 మంది నిరాశ్రయులను పునరావాస కేంద్రాలకు తరలించామని చెప్పారు. వరద ఉధృతికి 7 పక్కా ఇళ్లు, 33 దెబ్బతిన్న ఇళ్ళు కూలాయని చెప్పారు. విపత్కర సమయంలో అధికారులు చక్కగా పనిచేశారని అన్నారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాల పరిస్థితులపై సహాయం కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. పరిపాలన నిర్ణయం తీసుకొని చనిపోయిన ప్రతి మనిషికి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా, పశువులు చనిపోతే రూ.50 వేలు ఇస్తామని ప్రకటించారు. జిల్లాలో 20 వేల ఎకరాల్లో వరి, పత్తి పంటలకు నష్టం వాటిల్లిందని చెప్పారు. ప్రతీ రైతుకు ఎకరాకు రూ. 10వేల చొప్పున పంట నష్ట పరిహారాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రకటించారు. అలాగే ఇళ్లు కూలిన నిరాశ్రయులకు ఇందిరమ్మ ఇళ్లు, పీఎం నివాస్ యోజన కింద ఇళ్లను కట్టిస్తామని వివరించారు. విపత్కర పరిస్థితుల్లో అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించడానికి సూర్యాపేట కలెక్టర్?కు రూ. 5 కోట్ల నిధులు మంజూరు చేశామన్నారు. వర్షం ఇబ్బందులపై అమెరికాలో ఒకాయన ట్విట్టర్?లో.. ఇంకొకరు ఫామ్ హౌస్?లో ఉండి బురద రాజకీయాలు చేయొద్దు అని హితవు పలికారు. బెయిల్ కోసం 20 మంది ఎమ్మెల్యేలను తీసుకొని పోయిన వారిని ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఎన్డీఆర్ఎఫ్ మాదిరిగా రాష్ట్రంలో ఎస్డీఆర్ఎఫ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో బృందంలో 100 మంది ఉండేలా 8 బృందాలకు శిక్షణ ఇచ్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు.

## అధికారులు అంకితభావంతో

# సేవా దృక్పథంతో ప్రజలకు సేవలందించాలి

రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మంత్రి దానసరి అనసూయ సీతక్క



**అక్షర విజేత మరిపెడ:**-మహబూబాబాద్ జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రణాళికలతో ప్రాణ,ఆస్తి పశు,నష్టం భారీగా తగ్గింది, ఉద్యోగుల సేవలు మరువలేనివి, మరింత ఉత్సాహంతో సిబ్బంది పనిచేయాలి భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో విస్తృతంగా పర్యటించిన, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫర, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి, ధనసరి అనసూయ సీతక్కభారీ వర్షాల కారణంగా జిల్లాలో పరిస్థితులను సమీక్షించడం కోసం ఆదివారం రాత్రి జిల్లా కేంద్రానికి హుటాహుటిన చేరుకున్న మంత్రి సీతక్క కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో కలిసి సుదీర్ఘమైన సమావేశం నిర్వహించి అధికారులకు నష్ట నివారణ చర్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచనలు, సలహాలు జారీ చేశారు,ఆదివారం రాత్రి నుండి సెప్టెంబర్ 2,సాయంత్రం, వరకు జిల్లాలోనీ పురుషోత్తమ గూడెం, సీతారాం తండా, తాళ్లపూసపల్లి, కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు, రావిరాల, ప్రాంతాలలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులతో కలిసి, క్షేత్రస్థాయిలో పర్యటించి, బాధితులకు మనోధైర్యాన్ని అందించారు,జిల్లాలో సామాన్య ప్రజలకు, రైతులకు వర్షాల ప్రభావం వల్ల ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

చెరువులు, కుంటలు,వాగులు, ప్రమాద స్థాయిలో ఉండడంవల్ల ప్రజలు అటువైపు వెళ్ళకుండా పోలీస్ సిబ్బంది చూడాలని సూచించారు.సామాన్య ప్రజలకు నిత్యావసరాలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.మరిపెడ మండలం పురుషోత్తమాయ గూడెం ప్రమాద సంఘటన, నెల్లికుదురు మండలం రావిలాల సంఘటనలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రాణనష్టం,ఆస్తినష్టం, జరుగకుండా అధికారులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు.సామాజిక మాధ్యమాల ద్వారా అధికారులను అలర్ట్ చేయాలన్నారు. నిరంతరాయంగా, పగలు రాత్రి ప్రజలకు సమాచారం చేరవేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లా లెవల్, మండల లెవల్ కమిటీలు ఏర్పాటు చేసుకొని ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. సందర్భంగామండల తహశీల్దార్, ఎంపి డిఓ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ప్రతీ మండల కేంద్రాల, గ్రామాలలో విద్యుత్, రవాణా, రోడ్డు,ఆస్తి,ప్రాణ నష్టం, పశు నష్టం, పరిస్థితుల పై అధికారులు అలర్ట్ గా ఉండాలని లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు.జిల్లా స్థాయిలో 5 మెన్ కమిటీ వేసి విపత్తు జరిగినపుడు తీసుకోవాల్సిన చర్యలకై కట్టుదిట్టమైన ప్రణాళికలు తయారు చేసుకోవాలని అన్నారు. డ్రికింగ్ వాటర్, పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపించి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు.దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించి, అందరూ అలర్ట్ గా ఉండి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రాత్రి జిల్లా కేంద్రంలోనే బస చేసి సోమవారం రోజు భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పురుషోత్తమాయగూడెం, సీతారాం తండా గ్రామాలలోని రోడ్లను, పునరావవాస కేంద్రాలకు తరలించాలని అదేవిధంగా ప్రజలెవారు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని కోరారు. మహబూబాబాద్ పట్టణంలోని బంధం చెరువు, తదితర ప్రాంతాలను ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, తో కలిసి పరిశీలించి దెబ్బతిన్న రోడ్లను యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని, జనజీవనం స్తంబించకుండా ప్రత్యామ్నాయ దారులలో ప్రజలకు ఇబ్బందులు కలుగాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కేసముద్రం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్, సంతోష్ నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించి బాధితులు వెంకటేశ్వర ఫర్టిలైజర్స్, పోలేపాక నాగరాజు, భూక్య అనూష, తదితరులతో మాట్లాడి వారికి భరోసా కల్పించారు నెల్లికుదురు మండలం, రావిరాల గ్రామంలో వరద ప్రభావిత,బాధితులను పరామర్శించి, గ్రామంలోని ప్రాంతాలను, పరిశీలించి, వారికి మనోధైర్యమిచ్చారు. గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా సామాన్య ప్రజలు ఇబ్బందులు పడకుండా జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని ఎవరు అధైర్యపడవలసిన అవసరం లేదని, వర్షాల కారణంగా కూలిపోయిన ఇండ్ల స్థానంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ఇప్పటికే కలెక్టరేట్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి వచ్చిన సమస్యలను వెంటవెంటనే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.



